తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4
సంచిక : 16
పేజీలు - 8
వెల - రూ 5 : 00
prajamantalu.com

# ప్రజా మంటలు

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శనివారం 03, జూన్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కేసిఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని రంగాలలో ముందంజ

### సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్



ధర్మపురి జూన్ 01 (ప్రజా మంటలు) : ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో నూతన తెలంగాణ రాష్ట్రం 9 ఏళ్లలో అన్ని రంగాలలో ముందంజ లో ఉంటూ, దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజక వర్గ కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు..

మిగతా... 2లో



## ధూం..ధాంగా తెలంగాణ

# అవతరణ వేడుకలు

- సచివాలయంలో జెండా ఆవిష్కరించిన కెసిఆర్
- జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేల జెండా ఆవిష్కరణలు
- అసెంబ్లీలో పోచారం, గుత్తాల జాతీయ పతాకావిష్కరణ
- గోల్కొండలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జెండా ఆవిష్కరణ
- జిల్లాల్లో తెలంగాణ ప్రగతిని వివరించిన మంత్రులు

హైదరాబాద్,జూన్2(ప్రజా మంటలు) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా మొదలయ్యాయి. ఊరూవాడా సంబరాలు జరిగాయి. మువ్వన్నెల జెడా రెపరెపలాడింది. ముఖ్యమంత్రి మంత్రులు, ఎమెల్యేలు జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. సిఎం కెసిఆర్ సచివాలయంలో జెండా ఆవిష్కరించారు. సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి కేటీఆర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సిద్దిపేట జిల్లాలో కలెక్టరేట్‌లో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. గతంలో చెరువులు ఎండిపోయి ఉండేవని.. ఇప్పుడు నిండుగా మండుటెండల్లోనూ నిండుగా ఉన్నాయని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో తాగునీటి కోసం యుద్దాలు జరిగేవని.. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. అంతకుముందు సిద్దిపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. రంగదాంపల్లిలో అమరవీరుల స్థూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ముస్తాబాద్ సర్కిల్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. మెదక్ కలెక్టరేట్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సూర్యాపేటలో మంత్రి జగదీశ్ రెడ్డి, నిజామాబాద్‌లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, జగిత్యాలలో మంత్రి కొప్పుల ఈశ్వర్, సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి మహమూద్ అలీ, మహబూబాబాద్‌లో మంత్రి సత్యవతి రాథోడ్, నిర్మల్ జిల్లా కేంద్రంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జనగామ కలెక్టరేట్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శాసన సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు తెలంగాణ అమరవీరుల స్థూపానికి, కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహానికి నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లాలో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యేలు, పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు. ఇటు గోల్కొండ కోటలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు జరిగాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్ర అవిర్భావ వేడుకల సందర్భంగా అసెంబ్లీ అవరణలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి , మండలిలో గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అటు తెలంగాణ భవన్‌లో కేకే జెండాను ఆవిష్కరించారు.

మిగతా... 2లో



## ఇప్పుడు చూస్తున్న తెలంగాణ

# నవీన తెలంగాణ

- రాష్ట్రంలో ఎక్కడ చూసినా వరికోతలే
- క్రాప్ హాలిడేలు..పవన్ హాలిడేలు లేవు
- కరెంట్ కోతలు అన్న మాటే లేదు
- ఎక్కడ విన్నా...చూసినా తెలంగాణ మోడల్
- తలసరి ఆదాయంలో పెద్ద రాష్ట్రాలకన్నా ముందున్నాం
- మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచినీళ్లు అందించాం
- మిషన్ కాకతీయ వందశాతం సక్సెస్ చేశాం
- గృహలక్ష్మి కింది ఇంటికి మూడు లక్షలు అందిస్తాం
- గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి..
- సచివాలయంలో జెండా ఆవిష్కరణలో కెసిఆర్

హైదరాబాద్,జూన్2(ప్రజా మంటలు) : రాష్ట్రంలో ఇప్పుడు కరెంట్ కోతలు లేవని ఎటు చూసిన వరి కోతలే ఉన్నాయని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ సచివాలయంలో జరిగిన రాష్ట్ర అవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. 60 ఏళ్ల పాలనలో ఏ ఒక్క ప్రభుత్వం కూడా విద్యుత్ సమస్యను పరిష్కరించలేదని, కానీ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన కొద్దిరోజుల్లోనే తాము ఆ సమస్యకు పరిష్కారం చూపించామని అన్నారు. ఇప్పుడు చూస్తున్న తెలంగాణ నవీన తెలంగాణ, నవనవోన్మేష తెలంగాణ అని విశ్లేషించారు. దేశంలో ఎక్కడ చూసిన ఎవరి నోట విన్నా తెలంగాణ మోడల్ మారుమాగు తుందన్నారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ అభివృద్ధి మన్ననలు అందుకుంటోంది. ఇందులో భాగమైన ప్రజలకు,

మిగతా... 2లో

## బిజెపి మద్దతుతోనే

# తెలంగాణ ఏర్పాటు

- అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ
- ఓ నలుగురి కోసం మాత్రమే ఏర్పడలేదు
- రాష్ట్రంలో మూర్ఖపు పాలన సాగుతోంది
- తెలంగాణ ఏర్పాడ్డాక కూడా నిరుద్యోగుల ఆత్మహత్యలు
- బాధతో అవతరణోత్సవాలు చేసుకునే ఖర్మ
- పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన బండి



హైదరాబాద్,జూన్2 (ప్రజా మంటలు) : బీజేపీ మద్దతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. ఇది ఏ ఒక్కరి వల్లా ఏర్పడలేదన్నారు. పార్లమెంటులో బిజెపి సంపూర్ణ మద్దతు పలకడంతోనే సాధ్యమయ్యిందని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మోదీ ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. రాష్ట్ర ఏర్పాటులో బీజేపీ ప్రధాన పాత్ర పోషించిందన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రానికి కేంద్రం 4 లక్షల కోట్ల నిధులు విడుదల చేసిందని చెప్పారు. రాష్ట్రంలో మూర్ఖత్వపు పాలన కొనసాగుతోందన్నారు. నలుగురి కోసం మాత్రమే రాష్ట్రం ఏర్పడినట్టు ఉందని.. దీంతో రాష్ట్ర సాధన ఆకాంక్షలు నెరవేరలేదని విమర్శించారు. ఒక కుటుంబం చేతిలో బందీ

మిగతా... 2లో

## బలిదానాలు చూసి

# చలించిన సోనియా

- సోనియా తెలంగాణ ఆవేదన అర్థం చేసుకున్నారు
- తెలంగాణ ఇవ్వడానికి అదే ప్రధాన కారణం
- గాంధీభవన్ వేడుకల్లో మాజీ స్పీకర్ మీరాకుమార్



హైదరాబాద్,జూన్2(ప్రజా మంటలు) : యువకుల బలి దానాలు చూసి చలించిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని మాజీ లోక్ సభ స్పీకర్ మీరాకుమార్ అన్నారు. అయితే ఆ కలను సాకారం కాకుండా చేశారని అన్నారు. గన్ పార్క్ వద్ద అమరులకు నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ సాకారం అయిందని చెప్పిన మీరాకుమార్ ... ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందని.. సర్కార్ మారలన్నారు. తెలంగాణ ప్రజల బాధలు చూసి సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని మీరాకుమార్ గుర్తుచేశారు. గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. 'తెలంగాణ ప్రజల బాధ అర్థం చేసుకున్న సోనియాకి ధన్యవాదాలు తెలుపుతున్నాను. తెలంగాణ ప్రజలను అందరూ మోసం చేశారు. తెలంగాణ సమస్య ఎవరు వినలేదు. సోనియా మాత్రమే తెలంగాణ ప్రజలను అర్థం చేసుకున్నారు. ఈ వేదికపై విప్లవకారులు కూర్చున్నందుకు ఈ వేదిక వెలిగిపోతోంది. రాజ్యాంగ పరిధిలోనే తెలంగాణ ఏర్పాటు చేశాం. రాజ్యాంగానికి వ్యతిరేకంగా తెలంగాణ ఏర్పాటు జరిగింది అనడం హాస్యాస్పదం. తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచినందుకు సంతోషంగా ఉంది.

మిగతా... 2లో

## ప్రగతిశీల తెలంగాణ

# ఆవిర్భావం

- కెసిఆర్ సారథ్యంలో అన్ని రంగాల్లో పురోగతి
- అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా తెలంగాణ
- సిరిసిల్ల కలెక్టరేట్‌లో జెండా ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్


రాజన్నసిరిసిల్ల,జూన్2(ప్రజా మంటలు) : కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ 9 ఏండ్ల స్వల్ప కాలంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రంగా రూపుద్దిద్దుకుందని మంత్రి కేటీఆర్ అన్నారు.



సంక్షేమంలోనూ, అభివృద్ధిలోనూ యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ఓ రకంగా చెప్పాలంటే అన్న రంగాల్లో అద్భుతంగా ప్రగతిలో దూసుకు పోతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్లా జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి కేటీఆర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనే స్థాయికి చేరుకుంది. ఇది ముమ్మాటికి ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని అన్నారు. కెసీఆర్ మానవీయ దృక్పథం, నిర్మాణాత్మక ఆలోచన, దార్శనీక ప్రణాళిక రచన, పారదర్శకమైన పరిపాలన.. వీటన్నింటి కలయిక అయిన తెలంగాణ మాడల్ నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన్ననలు అందుకుంటుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఆర్థిక మాంద్యం, కరోనా సంక్షోభం ఎదురైనప్పటికీ అన్నింటిని తట్టుకుని తెలంగాణ ఒక బలీయమైన ఆర్థిక శక్తిగా నిలబడగలగిందన్నారు. సంక్షోభ సమయంలోనూ సమర్థవంత మైన ఆర్థిక నిర్వహణ చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను భారీ ఎత్తున నిరాటంకంగా అమలు చేయడం తెలంగాణ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని సామాజికవర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు సమ

మిగతా... 2లో

## ప్రజానాడి






## కెసిఆర్ కుటుంబం చేతిలో

# తెలంగాణ సంపద

- ప్రశ్నించే గొంతుకగా వైఎస్ఆర్టీపీ నలిచింది
- ఆవిర్భావ వేడుకల్లో వైఎస్ షర్మిల

హైదరాబాద్,జూన్2(ప్రజా మంటలు) : నీళ్లు, నిధులు,నియామకాల కోసం మూడు కోట్ల మంది ఏకమై కొట్లాడితే తెలంగాణ వచ్చిందని వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. లోటస్ పాండ్ లోని పార్టీ ఆఫీసులో జరిగిన రాష్ట్ర అవిర్భావ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. జెండా అవిష్కరణ అనంతరం మీడియాతో మాట్లాడిన షర్మిల... ప్రత్యేక రాష్ట్రంలోనూ ఉద్యమ ఆకాంక్షలు, ఆశయాలు కనుమరుగవు తున్న వేళ వైఎస్?ఆర్టీపీ పుట్టిందన్నారు. నియామకాల కోసం

మిగతా... 2లో

## రాజ్‌భవన్‌లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

- గవర్నర్‌గా ఉండడం అదృష్టంగా భావిస్తున్నా
- అమరవీరులను స్మరించుకున్న తమిళిసై

హైదరాబాద్,జూన్2(ప్రజా మంటలు) : తెలంగాణ ఆవిర్భావ వేడులకు రాజ్‌భవన్‌లో ఘనంగగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరిస్తూ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాజ్‌భవన్‌లో



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా గవర్నర్ రాజ్‌భవన్‌లో కేక్ కట్ చేశారు. అక్కడ నృత్యకారులతో కలిసి గవర్నర్ ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. గవర్నర్ తొలిసారి తన ప్రసంగాన్ని మొత్తం తెలుగులో మాట్లాడారు. అనేక పోరాటాల వల్ల సాధించుకున్న తెలంగాణకు

మిగతా... 2లో

# ధూం..ధాంగా తెలంగాణ అవతరణ వేడుకలు

మొదటిపేజీ తరువాయి..
జగిత్యాల జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జాతీయ జెండాను ఎగురవేశారు.



కొత్తగూడెం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే కొత్తగూడెం ప్రగతి మైదానంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ తదితరులు నివాళులర్పించారు. అటు సింగరేణి ప్రధాన కార్యాలయంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డైరెక్టర్ ఆపరేషన్ ఎన్ వి కె శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డీజీపీ కార్యాలయంలో పర్సనల్ విభాగం ఐ.జి. కమలాసన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం లోని పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి డీజీపీ అంజనీ కుమార్ జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ నివాళులు అర్పించారు. దుబ్బాక పట్టణంలోని క్యాంపు కార్యాలయం, గాంధీ విగ్రహం, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రఘునందన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగామ, ములుగు, భూపాలపల్లి కలెక్టరేట్‌లను అధికారులు అందంగా ముస్తాబు చేశారు.



ఆయా కలెక్టరేట్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమీకృత భవనంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వర్ణ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కలెక్టర్ రవి నాయక్, ఎస్పీ నరసింహ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో హోంమంత్రి మహమూద్ అలీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, కలెక్టర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంత్రి జగదీష్ రెడ్డి అమర వీరుల స్తూపానికి నివాళులు అర్పించి ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఆపై పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. శాంతి కపోతాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జడ్పీ చైర్మన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు, ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డి, కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవనంలో తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి నిరంజన్ రెడ్డి అమరవీరులకు నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షిత కె మూర్తి పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు డిప్యూటీ స్పీకర్ పద్మారావు హాజరై జాతీయ జెండా ఎగురవేశారు.నల్గొండలో అమర వీరుల స్తూపానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళులర్పించారు. ఆపై కలెక్టరేట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, రవీంద్ర కుమార్, నోముల భగత్, భాస్కర్ రావు పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ, దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ తెలంగాణ అమరవీరుల స్తూపానికి నివాళ్ళు అర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమా నికి ఎమ్మెల్యేలు ఆనంద్, మహేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ సునీతా రెడ్డి, బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎస్పీ కోటి రెడ్డి తదితరులు హాజరయ్యారు. కరీంనగర్ జిల్లా పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సత్సంకల్పంతో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలలో భాగంగా ఆలయ అర్చకుల చేత అధికారులు సుదర్శన హోమం నిర్వహించి మూలవరులకు సువర్ణ పుష్పార్చన చేశారు.

# ఇప్పుడు చూస్తున్న తెలంగాణ నవీన తెలంగాణ

**మొదటి పేజీ తరువాయి..**
ప్రభుత్వ ఉద్యోగులు, యంత్రాగాన్ని అభినందిస్తున్నాను. తెలంగాణ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం, ఆచరణీయమయ్యాయి. తమ రాష్ట్రాల్లో వీటిని అమలు చేస్తామని చాలా మంది నేతలు, సీఎంలు చెబుతుంటే ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో క్రాఫ్,పవర్ హాలీడేలు లేవని చెప్పారు. తలసరి ఆదాయంలో పెద్ద రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉందని చెప్పిన సీఎం.. ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా తెలంగాణ మోడల్ ను కోరుకుంటున్నారని చెప్పారు. ఇంటింటికి నల్లా నీళ్లిచ్చి మాట నిలబెట్టుకున్నామని, మిషన్ కాకతీయ వందశాతం సక్సెస్ అయిందని తెలిపారు. దళితభంధు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని చెప్పారు. గృహలక్ష్మి పథకం కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు త్వరలోనే అందస్తామని కేసీఆర్ తెలిపారు. జూలై నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తామని వెల్లడించారు. పోడు భూములు అందిచాక వారికి కూడా రైతుబంధు పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. సెక్రటేరియట్‌లో సీఎం కేసీఆర్ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరించారు. కేసీఆర్ తో పాటు సీఎస్ శాంతి కుమారి ఉన్నారు. అంతకుముందు గన్‌పార్క్ దగ్గర అమర వీరుల స్థూపానికి సీఎం కేసీఆర్ నివాళులర్పించారు. రెండు నిముషాలు మౌనం పాటించారు. సీఎం కేసీఆర్ తో పాటు సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజన్ కుమార్, ముఖ్య నేతలు, ఉన్నతాధికారులు నివాళి అర్పించారు.

ప్రగతి భవన్ సీఎం కేసీఆర్ రాష్ట్రదశాబ్ది వేడుకలను నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు జరపనున్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు సీఎం కేసీఆర్ నివాళి అర్పించారు. ఉద్యమంలో పాల్గొన్న అన్ని వర్గాల ప్రజలకు నమస్కరించారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమరుల ఆశయాలను, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పాలన సాగిస్తుందన్నారు. ప్రతి రంగంలో దేశం నివ్వెరపోయే ఫలితాలు సాధించి ప్రగతి పథంలో దూసుకెళ్తోందన్నారు సీఎం. అందుకే తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను స్మరించుకోవడానికి 22 రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉద్యమ సమయంలోనే కాదు పాలన కాలంలో కూడా ప్రజలు చాలా సహకరించారన్నారు. తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసి స్వరాష్ట్రం సాధించుకుందన్నారు. తెలంగాణ వచ్చే నాటికి అన్ని రంగాల్లోనూ విధ్వంసం కనిపించిందన్నారు. వాటిన్నింటిని అధిగమించి దేశంలోనే బలీయమైన ఆర్థికశక్తిగా ఎదిగిందన్నారు. ధ్వంసమైన రంగాలను చక్కదిద్ది వాటిని ప్రగతి పథంలోకి తీసుకెళ్లడంలో ప్రభుత్వం నిజాయితీగా శ్రమించిందన్నారు. సమైక్య పాలకులు అనుసరించిన వివక్షాపూరిత విధానాలను మార్చేయడానికి సిద్ధమయ్యామన్నారు. తెలంగాణ పునరన్వేషణ, పునర్నిర్మించుకోవాలనే నినాదంతో ముందడుగు వేశామన్నారు. నూతన విధానాలకు రూపకల్పన చేసినట్టు పేర్కొన్నారు. ప్రజల తక్షణ అవసరాలు, వనరులు, వాస్తవాలు, అందులోబాటు ఉన్న పరిస్థితులు ఆధారంగా వివిధ చట్టాలు, ప్రణాళికలు, మార్గదర్శకాలను రూపొందించామని వివరించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత తాను చెప్పిన మాటలను సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని చూసి దేశం నేర్చుకనే విధంగా తల మానికంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చాను. ఆ ఉక్కు సంకల్పాన్ని ఎప్పుడూ విస్మరించలేదు. ఏ మాత్రం చెదరినివ్వలేదు. ఇప్పుడు అదే నిజమైంది. దేశానికి స్ఫూర్తినిచ్చే రాష్ట్రంగా ఆవిర్భవించింది. ఉద్యమం సమయంలో ప్రజలు వ్యక్తపరిచిన ఆకాంక్ష పట్ల బీఆర్ఎస్‌కు సంపూర్ణ అవగాహన ఉందన్నారు కేసీఆర్. వాటికి అనుగుణంగానే మేనిఫెస్టోను రూపొందించుకొని అమలు చేశామన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నాటి పరిస్థితులు నేడు చూస్తున్న విజయాలు బేరీజు వేసుకుంటే సాధించిన ప్రగతి అర్థమవుతుందన్నారు. 9 ఏళ్ల వ్యవధిలో కరోనా కారణంగా మూడేళ్లు వృథా పోయిందన్నారు. మిగిలిన కాలంలోనే వాయు వేగంతో ప్రగతి పథంలోకి వచ్చామని కెసిఆర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల ప్రారంభానికి ముందు హైదరాబా ద్‌లోని గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమర వీరులకు సీఎం కేసీఆర్ నివాళి అర్పించారు. అక్కడ పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సచివాలయానికి చేరుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించారు.

## బలిదానాలు చూసి
# చలించిన సోనియా

**మొదటిపేజీ తరువాయి..**
తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణలో పరిస్థితులు మారనందుకు దుఖంగా ఉంది. తెలంగాణ రైతుల సమస్యలు, కార్మికుల సమస్యలు అలాగే ఉన్నాయి. హైదరాబాద్ నుంచి కాస్త పక్కకి వెళ్లి చూస్తే తెలంగాణలో ఉన్న పరిస్థితులు తెలుస్తాయి. తెలంగాణలో పరిస్థితులు చూసి సోనియా, రాహుల్ బాధ పడుతున్నారు. తెలంగాణ బాధలు మార్చుడానికి కాంగ్రెస్ కృషి చేస్తుంది. తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు రావాలి. అందర్నీ కలుపుకొని ముందుకు వెళ్ళాలనేది కాంగ్రెస్ ఆలోచన. మీరు ఎప్పుడు పిలిచినా.. ఒక కాల్ చేయగానే నేను తెలంగాణకి వచ్చేస్తా. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావాలని నేతలకు ఆమె సూచించారు. గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, విహెచ్, మాణిగం ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అవిర్భావ వేడుకలకు హాజరు అయ్యేందుకు మీరాకుమార్ హైదరాబాద్ కు వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆమెకు ఏఐసీసీ కార్యదర్శి నదీమ్ జావెద్, ప్రొటోకాల్ కమిటీ చైర్మన్ హర్కర వేణుగోపాల్ తదితరులు స్వాగతం పలికారు.


# బిజెపి మద్దతుతోనే తెలంగాణ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..
అయిన తెలంగాణ తల్లిని విడిపించడానికి బీజేపీని రాష్ట్ర ప్రజలు ఆదరిస్తున్నారని బండి సంజయ్ పేర్కొన్నారు. అందుకే బాధతో ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఫీజ్ రీయింబర్స్మెంట్ ముందుగానే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఉచిత విద్య, వైద్యం అందిస్తామని... నిలువ నీడలేని పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలు చేపడతామని స్పష్టం చేశారు. పంట నష్టపరిహారం 10 వేల ఇస్తానని చెప్పిన కేసీఆర్ ఇప్పటి వరకు డబ్బులు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు.
తాము అధికారంలోకి రాగానే ఫసల్ బీమాను రాష్ట్రంలో అమలు చేస్తామన్నారు. నోటిఫికేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక కూడా నిరుద్యోగుల ఆత్మహత్యలు చేసుకోవడం కంటే దుర్మార్గం ఇంకొక్కటి ఉందా అని నిలదీశారు. 21 రోజులు.. రోజుకో డిపార్ట్‌మెంట్ బీఆర్ఎస్‌కు ప్రచారం చేయాలని ఉద్యోగుల మీద ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ అని ప్రజలు నమ్ముతున్నారన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు అభ్యర్థులు గల్లంతయ్యారని అన్నారు. అనేక మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో అడ్రస్ గల్లంతైన పార్టీ కాంగ్రెస్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌ను లేపే ప్రయత్నం బీఆర్ఎస్ చేస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి మోడీ సహకరించినా కేసీఆర్ దానికి సిద్ధంగా లేరన్నారు. గడీల పాలనను అంతమొందించడానికి బీజేపీ ముందడుగు వేస్తోందని తెలిపారు. అమరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని అన్నారు. ప్రజలు అంతో ఇంతో సంతోషంగా ఉన్నారంటే అది కేంద్ర నిధులతోనేని చెప్పారు.
రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ నెంబర్ వన్ గా ఉందని అన్నారు. నలుగురి కోసం తెలంగాణ ప్రజలను తాకట్టు పెట్టారని బండి సంజయ్ ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని బండి సంజయ్ వెల్లడించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని.. బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అగ్రగామిగా తెలంగాణ

## దశాబ్ది ఉత్సవాల్లో మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్,జూన్2(ప్రజా మంటలు) :** దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని రాష్ట్రకార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మంత్రి మల్లారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ మోడల్‌గా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన్ననలు పొందుతుందున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పారిశ్రామిక అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని వెల్లడించారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలో టీఎస్ ఐపాస్ కింద 4089 పరిశ్రమలు ఏర్పడి రూ. 10 వేల 169 కోట్ల పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. దీనివల్ల లక్ష 80 వేల మందికి ఉపాధి లభించిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాల వల్ల వ్యవసాయం గణనీయంగా అభివృద్ధి సాధించిందని వివరించారు. రైతుబంధు, రైతుబీమా, నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందించడంతో రైతులలో ధీమా పెరిగిందన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా 118 బస్తీ దవాఖానలు మంజూరు చేయగా 94 బస్తీ దవాఖానలను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో లక్షా 48 వేల మందికి ఆసరా పింఛన్లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంలో పాఠశాలల అభివృద్ధికి మొదటి దశలో రూ. 72 కోట్లతో



అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు వివరించారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలలో 61 గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మెరుగైన ప్రజా జీవనానికి పోటీపడుతున్నాయని అన్నారు. కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగ్యస్త, పోలీసు అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సెల్ఫ్‌హెల్ప్ మహిళ సంఘాల గ్రూప్‌లకు ప్రభుత్వం రూ. 18 కోట్ల 35 లక్షల చెక్కును డీఆర్‌డీఎ అధికారిణీ పద్మజారాణికి అందించారు. మెప్మా అధికారులకు రూ. 16 కోట్లు చెక్కులను మంత్రి అందజేశారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, సిబ్బందికి మంత్రి మల్లారెడ్డి ప్రశంసా పత్రాలతో పాటు అవార్డులను అందజేశారు. 25 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, కలెక్టర్ అమోయ్‌కుమార్, పోలీస్ కమిషనర్ స్టీవెన్ రవీంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, డీసీపీ సందీప్, ఆర్డీవోలు రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని రంగాలలో ముందంజ

**(మొదటి పేజీ తరువాయి)**
ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం యొక్క అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న తరుణంలో ఈ రోజు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ కూడా జరిగిన అభివృద్ధి ని ఆస్వాదిస్తూ సంతోషాన్ని పంచుకోవాలన్న ఉద్దేశంతో ఉత్సవాలు జరిపుకుంటున్నామన్నారు.
రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లాల తో పాటు రాష్ట్ర రాజధానిలో గౌరవ సీఎం కేసిఆర్ వేడుకలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం, జగిత్యాల జిల్లా తో పాటు ధర్మపురి వాసులకుమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రాజేశ్ కుమార్, రైతు కమిటీ చైర్మన్ భీమయ్య, నాయకులు శ్యామ్ సుందర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల తెలంగాణ
# ఆవిర్భావం

**మొదటిపేజీ తరువాయి..**
ప్రాధాన్యమిస్తూ సమగ్ర అభివృద్ధిని సాధిస్తూ ముందుకుసాగుతున్నామని అన్నారు.అప్రతిహతంగా సాగుతున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా తనకంటూ ప్రత్యేకతను నిలుపుకుంటూ.. అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధిస్తున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రాథమిక రంగమైన వ్యవసాయం అభివృద్ధియే ఇతర రంగాల అభివృద్ధికి ఆధారభూతంగా నిలుస్తుందన్నారు. సుసంపన్నమైన వ్యవసాయానికి తెలంగాణ.. నేడు దేశానికి దిశానిర్దేశర చేస్తుందని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న విధంగా రైతు సంక్షేమ విధానాలు తమ తమ రాష్ట్రాల్లో అమలు చేయాలని ఆయా రాష్ట్రాల్లో రైతాంగం తమ రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తున్న పరిస్థితిని ఈ రోజు దేశంలోని అనేక రాష్ట్రాల్లో చూస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు పదేండ్లలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు అప్పటి ప్రభుత్వాలు అరకొర నిధులు ఖర్చు చేయగా.. రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి తెలంగాణ ప్రభుత్వం 20 రెట్ల నిధులు అధికంగా ఖర్చు చేసింది. రైతు స్వభావాన్ని నింపుకున్న కేసీఆర్ సుపరిపాలనలో రైతుల కండ్లలో దీనత్వం తొలగి.. ధీరత్వం తొణికిసలాడుతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల కరెంట్, రైతు రుణమాఫీ, చెరువుల పునరుద్ధరణ, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం, భారీ ప్రాజెక్టుల నిర్మాణం, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ, కల్తీ విత్తనాల నియంత్రణ, వ్యవసాయ విస్తరణ అధికారుల నియామకం, రైతు వేదికలు, పంట కల్లాల నిర్మాణం, రైతుబంధు సమితి.. ఇలా లెక్కకు మించిన అద్భుతమైన పథకాలు, సంస్కరణలు అమల్లోకి తీసుకొచ్చారని చెప్పారు.. దుక్కి దున్నింది మొదలు.. పండిన పంట కొనుగోలు చేసే దాకా అడుగడుగున రైతన్నకు కొండంత అండగా ప్రభుత్వాన్ని నిలిపి.. దండుగ అన్న వ్యవసాయాన్ని పండుగగా మార్చిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. సాగు జలాలు, భూగర్భ జలాలు అసాధారణంగా పెరగడం వల్ల రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2016లో ఉన్న 1,77,960 ఎకరాల నికర సాగుభూమి కాస్త 2,40,430 ఎకరాలకు పెరిగింది. రైతుబంధు పథకం ద్వారా సిరిసిల్ల జిల్లాలో పది విడతల్లో 1,33,658 మంది రైతులకు 1130 కోట్ల రూపాయలను రైతు ఖాతాల్లో నేరుగా జమచేశాం. రైతులకు సుస్థిరమైన ఆదాయం రావాలి, మెరుగ్గా బతకాలనే ఉద్దేశంతో తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆయిల్‌పామ్ సాగుకు రాష్ట్ర బ్జడెట్‌లో వెయ్యి కోట్లు కేటాయించుకున్నాం.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు దాదాపు వెయ్యి ఎకరాల్లో 292 మంది రైతులు ఆయిల్ పామ్ సాగుచేస్తున్నారు. అని మంత్రి కేటీఆర్ అన్నారు.

## కెసిఆర్ కుటుంబం చేతిలో
# తెలంగాణ సంపద

**మొదటిపేజీ తరువాయి..**
మొట్టమొదటగా పోరాటం చేసి గెలిచి, నిలిచింది వైఎస్?ఆర్టీపీ అని వెల్లడించారు. అన్నం మెతుకు ముట్టకుండా నిరుద్యోగ దీక్షలతో సర్కారు మెడలు వంచి నోటిఫికేషన్లు ఇప్పించింది తమ పార్టీనే అని తెలిపారు. నిధులు పక్కదారి పడుతుంటే, తెలంగాణ సంపదను సీఎం కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయితే ప్రశ్నించే గొంతుకగా వైఎస్ఆర్టీపీ నిలిచిందన్నారు. ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాలంటే మళ్లీ మరో ఉద్యమం జరగాలన్నారు. సర్కారు మారితేనే బతుకులు మారుతాయని వెల్లడించారు. మళ్లీ వ్యవసాయం పండుగ కావాలన్నా, సొంతింటి కల నెరవేరాలన్నా, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్?మెంట్ లాంటి పథకాలు సక్రమంగా అమలు కావాలన్నా వైఎస్?ఆర్ సంక్షేమ పాలన రావాలన్నారు. అర్హులకు పోడు పట్టాలు అందాలని, పేదలకు భూములు దక్కాలన్నారు షర్మిల. ఇందుకోసం వైఎస్?ఆర్ బిడ్డ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## రాజ్‌భవన్‌లో ఘనంగా
# ఆవిర్భావ వేడుకలు

**మొదటిపేజీ తరువాయి..**
గవర్నర్‌గా రావడం దేవుని ఆశీర్వాదమన్నారు. ఆధునిక ప్రపంచంలో తెలంగాణ ఉద్యమానికి ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. స్వరాష్ట్ర ఏర్పాటులో భాగంగా తనువు చాలించిన వారి పేర్లను స్మరించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో మూడు వందల మంది అమరులయ్యారన్నారు. దశాబ్ద కాలంలో తెలంగాణ ఎన్నో ప్రత్యేకతలు చవి చూసిందని చెప్పారు. తెలంగాణ అంటే స్లోగన్ కాదని.. అది ఆత్మగౌరవ నినాదమన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గవర్నర్ తమిళి సై ఆకాంక్షించారు.నీళ్లు, నిధులు,నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం జరిగిందని, కానీ ఇప్పటికి ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన గవర్నర్.. తెలంగాణ అంటే కేవలం హైదరాబాద్ అభివృద్ధిని మాత్రమే చూడటం కాదని, మారుమూల పల్లెలు కూడా అభివృద్ధి చెందితేనే అసలైన అభివృద్ధి అనిపించుకుంటుందని తెలిపారు. తెలంగాణ వీరులకు జోహార్లు తెలిపిన గవర్నర్.. ఉద్యమకారులకు సన్మానం చేశారు. జై తెలంగాణ అనేది ఆత్మగౌరవ నినాదమని తెలిపారు. కేంద్ర సహకారంతోనే రాష్ట్రంలోఅనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తెలిపారు. తన జీవితంలో ప్రతి క్షణం ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు.

# రాష్ట్రం ఓ కుటుంబం చేతిలో బందీ

## అవతరణోత్సవంలో ఆర్ఎస్ ప్రవీణ్

**హైదరాబాద్,జూన్2(ప్రజా మంటలు) :** తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నా కొత్త రాష్ట్రంలో ఎలాంటి మార్పు లేదని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రజలు కోరుకున్న తెలంగాణ ఇది కాదన్నారు. . రాష్ట్రం ఒక కుటుంబం చేతిలో బందీగా మారిందని ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.రాష్ట్ర అవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఎస్పీ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర సాధన కోసం అమరులైన వారి కుటుంబాలను, రైతులను, నిరుద్యోగులను బీఆర్ఎస్ సర్కార్ గాలికొదిలేసిందని అరోపించారు రాష్ట్రం ఏర్పడక ముందు నీళ్లు, నిధులు, నియామకాలు అన్నారు. కానీ ఇప్పుడు అది లిఫ్ట్ ఇరిగేషన్ స్కాం, లిక్కర్ స్కాం, లీకేజీ స్కాంగా మారిందన్నారు. పేపర్ లీకేజీతో అభ్యర్థుల భవిష్యత్తు గందరగోళంగా మారిందన్న ప్రవీణ్ కుమార్.. నిజమైన దోషులను వదిలేసి అమాయకులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ కేసులో ఃూఖాఅ కమిషన్ సభ్యులను సిట్ ఎందుకు విచారణ చేయడం లేదని ప్రశ్నించారు.
పేపర్ లీకేజీ కేసులో సీఎం కేసీఆర్ తో పాటుగా ఆయనకు చెందిన వ్యక్తుల హస్తం ఉందని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. జూన్ 11 న జరగబోయే గ్రూప్ 1 పరీక్షను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే రద్దు చేసే దాకా పోరాటం చేస్తామని హెచ్చరించారు.



తెలంగాణ ఆవిర్బావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కాగజ్ నగర్ బస్ స్టాండ్ దగ్గరున్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలదండలు వేసి, ఘనంగా నిర్వహించిన సీనియర్ సిటిజన్స్, విశ్రాంత ఉద్యోగులు



కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మన ప్రియతమ నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మరియు ఎంపీపీ కోరుట్ల తోట నారాయణ, కోరుట్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ తదితరులు.



జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్.



జగిత్యాల పట్టణ గాంధీ నగర్ లో తెలంగాణ ఉద్యమ అమరుడు చిర్ర జీవన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.



జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

### సిపిఎం నాయకులపై, పేద ప్రజలపై పెట్టిన

## అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

**జనగామ జూన్ 02 (ప్రజామంటలు):** నిరుపేదలు తలదాచుకోడానికి కాసింత గూడు కోసం పోరాడుతున్న సిపిఎం నాయకులపై, గూడు కోసం పోరాటంలో పాల్గొన్న పేదలపై అక్రమ కేసులు బనాయించి పోరాటాన్ని నేరుగార్చాలని చూస్తున్న పాలకవర్గం కుట్రలను బట్టబయలు చేస్తామని,



సిపిఎం నాయకులపై, పేదలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని ఎన్పిఆర్డీ జనగామ జిల్లా ప్రధానకార్యదర్శి బిట్ల గణేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామ పట్టణ కేంద్రంలోని సిపిఎం జిల్లా కార్యాలయం నుండి ఎన్పిఆర్డీ జనగామ జిల్లా ప్రధానకార్యదర్శి బిట్ల గణేష్ పత్రిక ప్రకటన విడుదల చేస్తున్న సందర్భంగా మాట్లాడుతూ.... సిపిఎం నాయకులకు కేసులు క్రొత్తేమీ కాదన్నారు. అక్రమ కేసుల పేరుతో ఉద్యమాలను ఆపలేరన్నారు.

బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్‌లో ప్రభుత్వ భూమిలో పేదల పక్షాన గుడిసెలు వేశారని సిపిఎం నాయకులపై పేదలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన పేదలను వెంటనే విడుదల చేయాలన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ఎక్కడ భూపోరాటం జరిగిన ఎన్పిఆర్డీ మద్దతు ఉంట్టుందని తెలిపారు.

### ఇబ్రహీంపట్నం భాజపా ఆధ్వర్యంలో

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**ఇబ్రహీంపట్నం జూన్ 02 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బట్టు జకరయ్య ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్బవా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది,ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అధితిగా భారతీయ జనతా పార్టీ కొరుట్ల నియోజకవర్గ నాయకురాలు ఇబ్రహీంపట్నం మాజి జడ్పీటీసీ శ్రీమతి జంగిలి సునీత వెంకట్, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుకెందర్ గౌడ్ పాల్గొన్నారు.

మండల అధ్యక్షులు బట్టు జకరయ్య జండా ఆవిష్కరించిన అనంతరం శ్రీమతి జంగిలి సునీత వెంకట్ మాట్లాడుతూ.... తెలంగాణ కోసం 1400 మంది అమరులు ఆత్మ బలిదానం చేసుకొంటే మరియు సకల జనులు సమ్మె చేస్తే వచ్చిన తెలంగాణలో కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే అధికారం అనుభవిస్తుంది అని తెలంగాణలో కుటుంబ పాలనకు అంతం చేసి నిజాయితీగా పరిపాలించే బిజెపినీ గెలిపించాలి అని తెలిపారు. కొరుట్ల నియోజకవర్గ కన్వీనర్ శ్రీ చెట్లపల్లి సుకెంధర్ గౌడ్ మాట్లాడుతూ.... ఆనాడు తెలంగాణ కోసం పార్లమెంట్ లో కొట్లడిన



తెలంగాణ చిన్నమ్మకు తెలంగాణ ప్రజానీకం ఎంతో రుణపడి ఉందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తీగల శ్రీధర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి బండి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, ఉపాధ్యక్షులు ఉడుత రాజు, వెంకటేష్ యాదవ్, కార్య దర్శి చెరుకు రాజు, గుండేటి సతీష్, ఏళ్ళ శ్రీనివాస్, దేవన్న యువ మోర్చ ఉపాధ్యక్షులు పుస్తెమ్ మహేందర్, ప్రధాన కార్యదర్శి సోమ శిరీష్, కిషన్ మోర్చా ఉపా ధ్యక్షులు భాస్కర్, ఓబీసీ మోర్చా కార్యదర్శి ఇల్లెందుల తిరుమల చారి, దళిత మోర్చా మండల అధ్యక్షులు నీరటి రవి, గిరిజన మోర్చ అధ్యక్షులు భూక్యా రాజేందర్, నాయకులు పుస్తెమ్ రాజు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీలో క్లాసులు, అడ్మిషన్లు ప్రారంభం

**జనగామ జూన్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం, ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల ప్రకారం ఈ నెల ఒకటవ తేదీ నుండి అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ఇయర్ క్లాసులు ప్రారంభం



కావడం జరిగిందని జనగామ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్ కోరారు. ఈ సంవత్సరం ఫస్ట్ ఇయర్ వివిధ గ్రూపులలో చేరే విద్యార్థులకు ఉచిత అడ్మిషన్స్ ప్రారంభం కావడం జరిగిందని, పదవ తరగతి పాసైనా విద్యార్థులు తల్లిదండ్రులు ఉచిత అడ్మిషన్స్, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉత్తమ విద్య, ఉన్నత ఫలితాలు సాధించే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత అడ్మిషన్ పొందాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించే వివిధ కార్యక్రమాలలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కాలేజీలో ఎక్కువ అడ్మిషన్స్ కొరకు అధ్యాపకులు కృషి చేయాలనీ, ఫెయిల్ ఐనా విద్యార్థులు ప్రత్యేక క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మహమ్మద్ అఫ్జల్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు వేముల శేఖర్, సేతి నందిని పటేల్, కాలేజీ లైబ్రేరియాన్ రంగన్న, అధ్యాపకులు డాక్టర్ వస్కుల శ్రీనివాస్, గోక గణేష్, డాక్టర్ వరూధిని, కాపర్తి శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, తిరుమలేష్, ముక్తాదిర్, రజిత, ప్రియదర్శిని, శంకర్, రేఖ, సబిహా బేగం మరియు ఆఫీస్ స్టాఫ్ విష్ణు, శ్రీనివాస్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### సారథి ఉద్యోగాలకు భద్రత కల్పించాలని

# మంత్రి దయాకర్ రావుకు వినతిపత్రం

**జనగామ జూన్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ సాంస్కృతి సారధి ఆధ్వర్యంలో 8 సంవత్సరాలుగా చేస్తున్న తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసి తమకు భద్రత కల్పించాలని కోరుతూ జనగామ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి దయాకర్ రావుకు, శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, తాటికొండ రాజయ్యలకు జనగామ జిల్లాకు సంబంధించిన తెలంగాణ తెలంగాణ సాంస్కృతిక సారథి 22 మంది కళాకారులు వినతిపత్రం అందించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రేమతో రూపొందించిన తెలంగాణ సాంస్కృతిక సారథిలో తమను సంక్షేమ పథకాల సారథులుగా ఉద్యోగ అవకాశం కల్పించారని, కాగా తమ 8 ఏళ్ల సేవలను గుర్తించి తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కళాకారులు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో జనగామ జిల్లా సాంస్కృతిక సారధి అధ్యక్షులు గట్టగల్ల సంజీవ, బానోతు గణేష్, జనగామ శంకర్,



పిన్నమళ్ల సాంబయ్య, ముక్కెర సంపత్ కుమార్, పిన్నింటి రత్నం, తిప్పర్తి శ్రీనివాసులు, బొమ్మెర రవి, పన్నీరు శ్రీనివాస్, కారుపోతుల సోమయ్య, కేమిడి కనకరాజు, గెంటె హరి ప్రసాద్, బావండ్లపల్లి చిరంజీవి, బిజ్జూరి చంద్రశేఖర్, అనపర్తి స్వప్న, సల్ల మమత, సల్ల చామంతి, చెదిరి పద్మ, రంజాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

### దశాబ్ది ఉత్సవాల్లో

# జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి

#### మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు జర్నలిస్ట్‌ల విజ్ఞప్తి

**జగిత్యాల జూన్ 02 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించి గౌరవించాలని జగిత్యాల జిల్లా జర్నలిస్ట్ సంఘాల నాయకులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా జర్నలిస్ట్ నాయకులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. అలాంటి జర్నలిస్టులను ఈ ఉత్సవాల్లో చిన్నచూపు చూస్తున్నట్లుగా భావిస్తున్నామని విచారం వ్యక్తం చేశారు. జూన్ 2 నుండి 22 వరకు జరిగే తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో అన్ని శాఖల అధికారులను, సిబ్బందిని, కవులు, కళాకారులను కూడా ప్రభుత్వం గౌరవిస్తుందని, అలాగే



జర్నలిస్టులను కూడా ఈ ఉత్సవాలలో ఒక రోజు గౌరవించే విధంగా చర్యలు చేపట్టాలని సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రిని కలిసిన వారిలో జర్నలిస్టు సంఘాల నాయకులు బండ స్వామి, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ముక్క వేణు, ఎల్లాల రాజేందర్ రెడ్డి, కందుకూరి శశిధర్, బెజ్జంకి సంపూర్ణ చారి, బొడ్డుపెల్లి అంజయ్యతో పాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎన్. జయపాల్ తదితరులు ఉన్నారు.

### బీఆర్ఎస్ కార్యాలయంలో

## జాతీయ జెండా ఆవిష్కరణ

**కోరుట్ల టౌన్ జూన్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కోరుట్ల శాసనసభ్యులు, జగిత్యాల జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు డా. సంజయ్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు.





## రెవెన్యూ జిల్లా కార్యవర్గంకు సన్మానం

**జగిత్యాల జూన్ 02 (ప్రజామంటలు):** ఇటీవల తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సర్వీసుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికయిన రెవెన్యూ నాయకులను తెలంగాణ పెన్షనర్స్, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ల సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం జిల్లా రెవెన్యూ భవన్లో తెలంగాణ దశాబ్ది ఉత్చవాల సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్ ను,జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ లను, కోశాధికారి చెలుకల కృష్ణ, తిరుమల రావులను,టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్ లను టీ పెన్షనర్స్ , సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పి.సి. హన్మంత్ రెడ్డి, పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు ఎం.డి. యాకూబ్, వెలముల ప్రకాష్ రావు, సత్యనారాయణ, నాయబ్ తహశీల్దార్ వినయ్ సాగర్, ట్రెసా, టీ ఎన్జీవో, పెన్షనర్స్, సీనియర్ సిటీజన్స్, రెవెన్యూ ఉద్యోగులు, వీ.ఆర్.ఏ.లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

#### కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ

**కోరుట్ల టౌన్ మే 02 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోరుట్ల కోర్టు ఆవరణలో జాతీయ జండాను కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్ నారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎందరో త్యాగధనుల ఆత్మ బలిదానం వలన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ను సాధించుకోవడం జరిగిందని సాధించుకొన్న తెలంగాణా ఫలితంగా



ఉమ్మడి రాష్ట్రంలో దగా పడ్డ తెలంగాణ ఇప్పుడిప్పుడే అభివృద్ధి పదంలో ముందుకుపోతుంది అని కొనియాడారు. ప్రధాన కార్యదర్శి బైరి విజయ్ మాట్లాడుతూ సాధించుకొన్న తెలంగాణా స్వపరిపాలన సుపరిపాలనే ధ్యేయంగా ముందుకు సాగి దేశానికే ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్ధి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కొంపల్లి సురేష్, ట్రెజరర్ చిలివేరి రాజశేఖర్, లేడీ రిప్రెసెంటేటివ్ సదుల మాధురి సీనియర్ ఎగ్జిక్యూటివ్ మచ్చ రమణమూర్తి, తోకల రమేష్, గంగుల సత్యార్థప్రకాష్, ముబీన్ పాషా, కటుకం రాజేంద్రప్రసాద్, గంగుల రాంగోపాల్, రఘు, జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

### కోరుట్ల బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం

**కోరుట్ల టౌన్ మే 02 (ప్రజామంటలు):** స్థానిక వెంకటేశ్వర ఆలయం ముందు బిజెపీ కోరుట్ల పట్టణ ఇంచార్జి జేఎన్ వెంకట్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో తెలంగాణ చిన్నమ్మగా సుష్మా స్వరాజ్ మద్దతు పలకడంతో తెలంగాణ బిల్లు ఆమోదం చేసుకొని తెలంగాణ రాష్ట్ర సాధనకు బిజెపి కృషి చేసిందని తెలంగాణ అమరవీరుల ను టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరిచిపోయి తెలంగాణ



అమరవీరుల కుటుంబాలకు ద్రోహం చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి మోలుమూరి రాజ మురళి, కౌన్సిలర్లు మాడవేణి నరేష్, పెండెం గణేష్, బీజేపీ మాజీ అధ్యక్షులు పీసరి నర్సయ్య, తిరుమల వాసు, దాసరి శేఖర్ సీనియర్ నాయకులు మాసం, ప్రసాద్, బండారి వెంకటి,కలాల సాయి చందు జక్కుల ప్రవీణ్, కటుకం వినయ్, కంటం ఉదయ్, ఎర్ర రాజేందర్, మాదరి రాజేష్, జ్ఞనేశ్వర్, గిన్నెల అశోక్, గుద్దేటి రాజేందర్, పాతర్ల శంకర్, జవ్వాజీ నాగేష్, శ్రీరామ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సడిగే మహేష్, మైనార్టీ నాయకులు అక్మల్, అమ్ము, బీజేవైఎం నాయకులు దమ్మ సంతోష్, కంటం శ్రీనివాస, మర్రిపెల్లి నవీన్, కస్తూరి కళాదర్, పత్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల స్మారక పార్కు

#### ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్ పర్సన్

**జగిత్యాల మే 02 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్మారక పార్కును ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు డా. సంజయ్ కుమార్, విద్యాసాగర్ రావు, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, జిల్లా కలెక్టర్ యాస్మీన్ భాషా, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్, మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ లు బిఎస్ లత, మకరంద్, ఆర్డీవో మాధురి, స్థానిక కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు, కమిషనర్ డా. నరేష్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విభజనకు ముందూ..వెనకా!

రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం కావస్తోంది. రెండు రాష్ట్రాల్లో పనితీరులో భేదం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణ అద్భుతంగా ప్రకాశిస్తోంది. అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళ్లకు కడుతున్నాయి. ఉమ్మడి హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే వీలున్నా.. అమరావతి కోసం ఆనాటి సిఎం చంద్రబాబు మకాం మార్చారు. అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. అద్భుత నగరంగా.. హైదరాబాద్ ను తలదన్నేలా నిర్మించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. కానీ ఆయన కలలు కల్లలు అయ్యాయి. దశాబ్ద కాలంలో తెలంగాణ పురోగతిలో ఉండగా ఎపిలో దశాబ్ద కాలంగా రాజధాని లేకుండా నెట్టుకు వస్తున్నారు. రాజధాని ఏదంటే చెప్పలేని దైన్యంలో ప్రస్తుత పాలకులు ఉన్నారు. అమరావతి ఆగిపోయింది. పోలవరం నిలిచి పోయింది. భోగాపురం మొన్ననే శంకుస్థాపన చేసుకుంది. మచిలీపట్లనం తదితర పోర్టులకు కూడా ఇప్పుడే అడుగులు పడ్డాయి. పదేళ్లలో ఎక్కడా గుర్తించదగ్గ అభివృద్ధి కానరావడం లేదు. ఓ రకంగా తెలంగాణతో పోలిస్తే అన్నింటా వెనకబాటే కనిపిస్తోందన్న విమర్శ లు ఉన్నాయి. తెలంగాణలో కాళేశ్వరం, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మాణాలు పూర్తయ్యాయి. 24 గంటల కరెంట్ అందుతోంది. ఇకపోతే ఎపిలో విభజననాటి నుండి రాజధానిని ఎక్కడ నిర్మించాలనే సమస్య మొదలైంది. అమరావతి ఉంటుందా ఉండదా అన్నదానిపై స్పష్టత లేదు.గతంలో టిడిపి అధికారం లో ఉండగా చేపట్టిన అమరావతి లో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృధా చేశారని అన్న వాదనలను తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. అలాగే విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియను ముమమరం చేసింది. మూడు రాజధానులంటూ కనీసం ఒక్క రాజధాని కూడా చేయలేదు. ఇప్పటికే నాలుగేళ్లు పూర్తయ్యాయి. మరో ఏడాదిలో ఎన్నికలు రానున్నాయి. అయినా ఇప్పటికీ అమరావతి పై స్పష్టత లేకుండా పాలన సాగిస్తున్నారు. దీనికితోడు రైతులు ఆందోళనలు కొనసాగుతున్నాయి. భూములిచ్చిన రైతులు మోస పోయారు. ఆ భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వడంతో ఇప్పుడు రైతులు పరిస్తితి కక్కలేక మింగలేక అన్న చందంగా ఆమరింది. తమ భూములను తమకమ్మని అడిగే ధైర్యం కూడా లేకుండా పోయింది. ఓ రకంగా ఈ పోరాటంలో దెబ్బతిన్నది మాత్రం భూములు ఇచ్చిన రైతులే. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేలఎకరాలు సమీకరిం చారు. నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం చూపించారు. దీంతో ఎక్కడి వక్కడే ఆగిపోయాయి. ఈలోపు జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. ఈయన పదవి చేపట్టిన నాటి నుండి రాజధానిని తరలిస్తారనే వాదన బలంగా వినిపించారు. అనుకున్నట్లే ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగాయని, ప్రాజెక్టులలో అవకతవకలు జరిగాయని ప్రాథమిక నివేదిక అందించింది. దీంతో రాజధాని తరలింపు తప్పదని




సంకేతాలు పంపించారు. ఇప్పటికే రాజధాని నిర్మాణా లకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కేంద్ర సహకారం అంతంత మాత్రమే. అసలే నిధుల లేమితో కొట్టు మిట్టాడు తున్న రాష్ట్రం మళ్లీ రాజధానిని తరలిస్తే ఎంత నష్టపో తుందో ముఖ్యమంత్రికి తెలియదా అన్న విమర్శలు వస్తున్నాయి. రాజకీయ లబ్ది కోసం తడవకోసారి రాజధాని మార్చుకుంటూ పోతే రాష్ట్రం అథోగతి పాలవుతుందని గుర్తించాలి. గతంలో, ఇప్పుడు కూడా స్వర్ణాంధ్రప్రదేశ్, హరితాంధ్ర ప్రదేశ్, నవ్యాంధ్ర ప్రదేశ్ సాధిస్తామని చెబుతున్నా ఎక్కడా అలాంటి ఆనవాళ్లు కానరాలేదు. అందుకే అమరావతిలో పెద్దగా పురోగతి కానరాలేదు. అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఈరాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహద పడతాయి. గోదావరి నదీ జలాలతో రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. రూ.33 వేల కోట్లతో చేయవలసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాలి. గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిలపక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుల ను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. 2019 మేలో గెలుపొందిన జగన్మోహనరెడ్డి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు సమగ్ర అభివృద్ధికి దోహదపడేవిగా లేవు. 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర, సమ్మిళిత, సుస్థిర, మానవాభి వృద్ధి జరగాలని ఆర్థిక, సామాజిక శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వ రంగ భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగ్‌పూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చేప్టింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంపేర్కొన్నది. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/ రామాయ పట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటుతనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించినప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. కానీ అలా జరగలేదని ఈ దశాబ్ద కాలంలో నిరూపితం అయ్యింది. మొత్తంగా విబజన తరవాత తెలంగాణ దూసుకుపోతే ఎపిలో మాత్రం ఎక్కడ వేసి గొంగలి అక్కడే అన్న చందంగా నిలిచింది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్


## విద్యాధనం

వరంగల్ నగర శివార్లలో గల విజయ ఉద్యానవనం సాయంత్రం ఆరుగంటలకే రంగురంగుల విద్యుత్ దీపాలతో కాంతులీనుతుంది. ద్వారం దగ్గర స్వాగత తోరణంతో పాటు ఆ నాటి కార్యక్రమాన్ని తెలియజేసే పెద్ద చిత్రపటం ఆ వెలుగుల్లో మరింత ఆకర్షణీయంగా చూపరులను ఆకట్టుకొంటుంది.

ప్రముఖ న్యాయవాది రామకృష్ణకు అనేక ప్రజాసంఘాల వారు, రైతునాయకులు చేస్తున్న సన్మాన సభ

మరి కొద్దిసేపటిలో ప్రారంభం కాబోతుంది. జాతీయ స్థాయి రైతు నాయకుడు ముఖ్య అతిథిగా పాల్గంటున్న వివరాలు ఆచిత్రపటంలో వివిధ రంగుల అక్షరాలతో తిర్చిదిద్దబడ్డాయి. సరిగ్గా సమయానికి సభాప్రాంగణం ఆహ్వానితులచే, చుట్టు ప్రక్కల గ్రామాలనుండి వచ్చిన వివిధ ప్రజా సంఘాల, రైతుసంఘాల నాయకులచే, స్థానిక అభిమానులచే కళకళలాడుతుంది.

సభా నిర్వాహకుని ఆహ్వానంతో వేదికపై అధిరోహించిన ముఖ్య అతిథి, రాష్ట్ర రైతుసంఘ నాయకుడు, మరి కొందరు ముఖ్యులు, జిల్లా పాలాధికారులు, సన్మాన గ్రహీత రామకృష్ణ తమతమ స్థానాలలో కూర్చున్నారు. కార్యక్రమ పరిచయాల తదనంతరం ముఖ్య అతిథిగా వచ్చేసిన జాతీయ రైతునాయకుడు న్యాయవాది రామకృష్ణ సాధించిన అపూర్వ విజయాన్ని గురించి వివరించారు. ' న్యాయవాది రామకృష్ణ రైతు



పక్షంగా సర్వోన్నత న్యాయస్థానము వరకు వెళ్ళి

రైతుకు విత్తనం అతి తక్కువ ధరకు ఇచ్చే ఏర్పాటు చేసేవరకు ప్రభుత్వంతో పోరాడినాడు. ఎన్నో అడ్డంకులు ఎదురైనా,

బెదిరింపులకు, ప్రలోభాలు లెక్క చేయక కిలో రెండు వేలు అమ్ముతున్న విత్తనాలను ప్రభుత్వం రైతుకు కిలో వంద రూపాయలకే ఇచ్చేటట్టు చేయటం మామూలు విషయం కాదు. మా రైతుసంఘ నాయకులకు అండగా నిలబడి ఒక్క పైసా ఖర్చులేకుండ ఈ విజయం సాధించటం మనందరికి గర్వకారణం. సన్మానాలు, అవార్డులు, రివార్డులు అవసరం లేదని తాను చెప్పినా, మన సంతోషం కోసం ఈ కార్యక్రమానికి ఒప్పుకొని వచ్చిన వారికి అభినందనలు. వారిని ఈ రీతిగా గౌరవించే అవకాశం నాకు దొరకటం ఆనందంగావుంది.

సభికులంతా ఒక్కసారిగ నిలబడి వారు చేసిన కరతాళ ధ్వనులతో ఉద్యానవన ప్రాంగణం మారు మ్రోగింది.రామకృష్ణ మదిలో ఆ నాటి చప్పట్లు సుడులు తిరిగాయి.

***

" ఈ సారి కూడా రామకృష్ణకే ఇరవైఐదుకు ఇరవైఐదు మార్కులు వచ్చాయి.ఏ మాస పరీక్షలోనైనా రామకృష్ణనే ప్రథముడు. అభినందనలు రామకృష్ణ! తరగతి గదిలోని విద్యార్థులందరు లేచి నిలబడి రామకృష్ణకు అభినందనలు తెలియజేయండి." అన్నాడు ఎనిమిదవ తరగతి గదిలో వున్న లెక్కల మాష్టరు వర్మ.

తరగతి గదంతా చప్పట్లతో మారుమోగింది. రామకృష్ణ కళ్ళల్లో నీళ్ళు నిండాయి. " సరే, కూర్చోండి.

రామకృష్ణ మీ అందరికి ఆదర్శం. వచ్చే మాస పరీక్షలో అందరికీ ఇరవైపైనే మార్కులు రావాలి. సరేనా?"

" అలాగే సార్. తప్పకుండా తెచ్చుకుంటాం." ముక్త కంఠంతో బదులిచ్చారు విద్యార్థులంతా. ఇంతలో గంట మోగింది.

నిరామకృష్ణ ! ఆటల గంటలో నాకు కనిపించు", అని చెప్పి వర్మ మరో తరగతిలోకి వెళ్ళి పోయారు.

మధ్యాహ్నము మూడున్నర గంటలకు ఆటల గంట వుంటుంది. ఆ రోజు శనివారము కావటం వలన అందరికీ మాస్ డ్రిల్ వుంటుంది. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు సుమారు నాలుగు వందల మంది విద్యార్థులున్నారు. ఆటల సారొక్కడే తరగతి లీడర్ల సహాయంతో రోజూ ప్రార్థన జరిగే స్థలంలో మాస్ డ్రిల్ చేయిస్తాడు. మిగతా

ఉపాధ్యాయులంతా వారి విశ్రాంతి గదిలో కూర్చొని హాజరు పట్టికలు కొందరు, గుణ పట్టికలు కొందరు రాసుకుంటూ వుంటారు.

--------------

రామకృష్ణ గొంతు విని ఉపాధ్యాయులందరూ, వారివారి పనుల్లోనుండే తలలెత్తి చూశారు ఎవరిని అడిగాడామని. లెక్కల మాష్టర్ లోపలకు రమ్మని సైగ చేశాడు. చెప్పులు బయట వదిలేసి, నిశ్శబ్దంగా వర్మ మాష్టర్ దగ్గరకు వచ్చాడు రామకృష్ణ.

" రామకృష్ణ ! నీకు మార్కులు బాగానే వస్తున్నాయి . సార్లంతా వారి వారి వాషయాలలో నువ్వు ప్రథముడివి అంటున్నారు. కానీ, నీ హాజరు బాగా తక్కువగావుంది. ప్రతి వారంలో కనీసం రెండు రోజులు రావటం లేదు.

ఎందుకు? ఏమిటి నీ సమస్య? " అని ప్రశ్నించాడు తన పని తాను చేసుకుంటూ.

" సార్ ! మేము చాలా పేదవాళ్ళము. మా నాన్న ఒక సంతలో పశు వులు కొని మరో సంతలో ఆ పశువుల్ని అమ్ముతుంటాడు. సంతకు సంతకు మధ్యలో ఆ పశువుల్ని నేను అడవి తోల్కపోయి మేపుకు రావాలె. ఇంటికి నేనే పెద్దవాడ్ని. తమ్ముడు మా ఊళ్ళో ఐదో తరగతి చదువుతాండు. ముగ్గురు చెల్లెళ్ళు చిన్నోళ్ళు. అమ్మకు ఆరోగ్యం సరిగ వుండదు. వంట పని సరిపోద్ది" అని తన జీవిత చరిత్రను రెండు ముక్కల్లో చెప్పాడు.

" అలాగా ! మరి, నేను చెప్పినట్టు చేస్తావా? " అడిగాడు వర్మ

" చెప్పండి సార్ . చదువుకోసం ఏమైనా చేస్తా " అన్నాడు ధీమాగ.

" నీకు నిజంగా బాగా చదువుకోవాలని వుంటే ఒక పని చెయ్. రేపు నీకున్న బట్టలు, పుస్తకాలు దుప్పట్లు గనక ఏమైనావుంటే అవి తీసుకుని మా ఇంటకి వచ్చేయి. నీకే పనీ చెప్పను చదువు పని తప్ప." అన్నాడు

తనకున్న ఆలోచనను చెపుతూ వర్మ మాష్టర్.

" అలాగే సార్ !" అంటూ లెడి వేగంతో బయటకు పరుగెత్తుకు వెళ్ళాడు.

మరునాడు తెల్లవారక ముందే రామకృష్ణ తండ్రి మల్లయ్య పశువుల్ని తోలుకుని నవాబుపేట సంతకు వెళ్ళాడు. రామకృష్ణ తన పుస్తకాలు, బట్టలు, పళ్లెం, గ్లాసు తీసుకొని అమ్మ దగ్గరకు వెళ్ళి, " అమ్మా! నేను బాగా

చదువుకోవాలి. చదువుకొని కలెక్టరును అవుత. తమ్ముడిని, చెల్లెళ్ళను చదివిస్తా. నాన్నకు నీకు కష్టాలు లేకుండా చేస్త. మా సార్ చాలా మంచోడు. నన్ను బాగా చదివిస్తనన్నడు. మీకు కూడ అలకనైతది, " అని సంతోషంగా వాడు చెపుతుంటే, అమ్మ రెండు కళ్ళు నిండుకుండలైనవి.

" నాయన ఊరుకోడు బిడ్డ !.నా ప్రాణం తీస్తడు. నిన్ను ఈ సాలు గడిచినంక పటేలుకాడ గొడ్ల కాయటానికి పెడతనని చెప్పి అప్పుతెచ్చిండు. పటేలు ఊరుకోడు " అని దిగులుగా చెప్పి ఎక్కెక్కి ఏడుస్తూ.

" లేదమ్మా ! నేను మంచిగ చదువుకుంట. మంచి ఉద్యోగం కొడ్త. అందరికి పస్తులుండుడు తప్పుతది. ఒక్క పదేండ్లమ్మ. నాయనకు నువ్వు నచ్చజెప్పు", అని ఇక తల్లి మాటకు కూడ ఎదురుచూడకుండ వెళ్ళిపోయాడు.

రామకృష్ణ ఊరికి ఆరు కిలోమీటర్ల దూరంలో తను చదువుకునే ఉన్నత పాఠశాలవుంది. తన ఊరి నుండి రోజు నడిచి వెళ్ళి చదువుకునే వాళ్ళు చాలామందే వున్నారు. కొందరు ఆర్థికంగావున్నవారు సైకిల్‌పై వెళు తుంటారు.

ఉదయం ఎనిమిది గంటలకే రామకృష్ణ వర్మ ఉపాధ్యాయుడి ఇంటికి వచ్చాడు. వర్మ ఆప్యాయంగ రామకృష్ణను ఇంట్లోకి తీసుకువెళ్ళి, భార్య లక్ష్మికి పరిచయం చేశాడు. లక్ష్మి కూడా ఎంతో ఆప్యాయంగాను ప్రేమతోను పలుకరించి, వాడి సామాన్లు పుట్టుకొని ఉండటానికి ఒక గది చూపించింది. ఆ గదిలో ఒక మంచము, ఒక బల్ల,

స్నానాల గది ఉన్నాయి. రామకృష్ణకు ఆశ్చర్యముతో కూడిన ఆనందం కలిగింది.

నాలుగు రోజుల తరువాత సంతకు పోయి వచ్చిన మల్లయ్య " రాముడేడి?" అని భార్యనడిగాడు.

" ముందుగాల చానా దినాలైంది పెయ్యి కడుక్కో, బువ్వదిను, అటెంక వాని ముచ్చట సెపుత", అన్నది.

" వానికో ముచ్చటవున్నదా? సరే గాని, రేపు ఆదివారము నర్సంపేట సంతకు పోవాలె", అంటూ కాళ్ళు కడుక్కోని వచ్చి పీట మీద కూర్చున్నాడు. అన్నం పెట్టింది భార్య.

" సల్ల తెచ్చినవా?" అడిగాడు మల్లయ్య.

" ముందు కూరతోని తిను. అటెంక సల్లపోస్త" అంది రామకృష్ణ విషయం ఎలా చెప్పాలా అని ఆలోచిస్తూ.

" ఇగ సాల్లే. సల్లబయ్ " అన్నాఉ మల్లయ్య చిరాగ్గ.

' వామ్మో చిరుబురులాడతాండు! ఏమి చెపితే ఏమైతదో' అనుకుంటూ మగని కంచంలో చల్ల పోసి, మొత్తం చెప్పింది వాడు చెప్పినట్టు.గమ్మగ చల్ల అన్నం గొంతుజారుతుంటె ఏమీ పట్టనట్టు గడగడ తాగుతూ, నములుతూ అన్నం తినటం ముగించాడు. చేయి కడుక్కోని, వెంటనే చెప్పులు తొడుక్కోని బటకు వాళ్ళిపోయాడు. 'తుఫాను ముందు ప్రశాంతతలా ' అనిపించింది భార్యకు. 'యాడికి పోతడో ఏమి చేత్తడో' యని దిగులుగా కూలబడిపోయింది. చిన్న పిల్లలు బడి నుండి వచ్చి అన్నం పెట్టమనే వరకు సోయిలో లేదు.

చక్కగా బడికి పోయాడు మల్లయ్య. రామకృష్ణ తరగతికి పోయి వాని జుట్టుపట్టుకొని బరబరా బయటకు లక్కొచ్చాడు.

"ఏందిరా ? నీకు సదువు కావాల్నా. సదువుకొని ఎవళ్ళను ఉద్ధరిత్తవురా ? ఏడి ఆ పంతులేడి? పిలువు " అంటూ పిడిగుద్దులు కొడుతూ, తిడుతూ అరుస్తున్నాడు.

తరగతిలోని పిల్లలందరూ పొలోమంటూ బయటకు వచ్చి తమాష చూస్తున్నారు. ఈ గొడవకు బయటకు వచ్చిన ప్రధానోపాధ్యాయుడు " ఏం జరుగుతుందిక్కడ? అందరు లోపలకు వెళ్ళండి" అని గట్టిగ అరవటంతో, పిల్లలంతా వచ్చినంత వేగంగా తిరిగి వారి వారి తరగతి గదుల్లోకి వెళ్ళి పోయారు.

రామకృష్ణను వదిలేసి, మల్లయ్య ప్రధానోపాధ్యాయుడి దగ్గరకు వచ్చి, " అయ్యా పెద్దసారు ! పిల్లగాళ్ళు

లేకుంటే, మీ పంతులుకు నా కొడుకు దొరికిండా సాదుకోటానికి. మీరు నాయం చెప్పండి " అన్నాడు వంగి వంగి దండాలు పెడుతూ

" రామకృష్ణ ! నువ్వు తరగతిలోకి వెళ్ళు . నేను మీ నాయనతో మాట్లాతా." అని ప్రధానోపాధ్యాయుడు అనగానే రామకృష్ణ కళ్ళు తుడుచుకుంటూ తరగతి గదిలోకి వెళ్ళి పోయాడు.

" ఏమయ్యా ? ఇది బడనుకున్నావా ? బందెల దొడ్డి అనుకున్నావా ? ఏదైనావుంటే నా దగ్గరకు వచ్చి మాట్లాడాలి.రా ! లోపల కూర్చొని మాట్లాడదాం" అని మల్లయ్య కోసం ఏదురు చూడకుండా తన కార్యాలయంలోకి వెళ్ళి పోయాడు ప్రధానోపాధ్యాయుడు.

మల్లయ్య మెల్లగా జారుకున్నాడు. ఎంత సేపటికి మల్లయ్య లోపలకు రాకపోయేసరికి గంట కొట్టి చెప్రాసీని మల్లయ్యను లోపలకు తీసుకు రమ్మని పంపించాడు. మల్లయ్య చెప్రాసీకి ఎక్కడా కనిపించలేదు. ఆ విషయమే చెప్పాడు ప్రధానోపాధ్యాయులుతో చెప్రాసి.

సాయంత్రం నాలుగు గంటల సమయములో మల్లయ్య ఆ ఊరి సర్పంచ్, మరో నలుగురు బడి సంఘం వాళ్ళను తీసుకొని వచ్చాడు. అందరూ ప్రధానోపాధ్యాయులును కలిసి చర్చించుకున్నాక వర్మగారిని పిలిచారు.

వర్మ మాష్టర్ అందరి అనుమతితో మల్లయ్యతో మాట్లాడాడు.

" చూడు మల్లయ్య ! నేను నీ కొడుకును నీ కుటుంబానికి దూరం చేయటానికి నా ఇంటికి తెచ్చుకో లేదు. రామకృష్ణ చాలా తెలివైన పిల్ల వాడు. బడిలో పిల్లలందరికీ, ఉపాధ్యాయులందరికి తెలుసు. పెద్దసారుకు కూడ తెలుసు. సరైన తిండి లేక , హాజరు లేక పశువులు కాస్తూ కూడ ఆరువందల పిల్లల్లో నీ కొడుకు...నీ కొడుకు ఫస్టు.

ఇలాంటి కొడుకును కన్న నువ్వు చాలా అదృష్టవంతుడివి. వీడి వలన నీ మొత్తం కుటుంబము బాగుపడుతుంది. నేను నీ కొడుక్కి అన్నం పెట్టి , చక్కని వాతావరణం కలిగించి చదివిస్తాను. వాడు నీ కొడుకే. విద్య అనేది గొప్ప ధనం. దొంగలు దోచుకుపోరు. పంచుకుంటే పెరుగుతుంది. ఎన్నటికి తరగని నిధి. విద్యా ధనం సర్వధన ప్రధానం. అంటే అన్ని ధనాల

కంటే చదువు అనే ధనము చాలా గొప్పది. నా మాట విను. ఒక్క పుష్కరకాలం కళ్ళు మూసుకో. వాడ్ని గొప్పవాడ్నిజేసి నీకు అప్పగిస్తాను." అని ఎంతో అనునయంగా మల్లయ్యకు మరో మాట మాట్లాడే అవకాశం లేకుండా చెప్పాడు. వచ్చిన పెద్ద మనుషులు వర్మగారి మాటలకు ముగ్ధులై మల్లయ్యకు నచ్చజెప్పి పంపించారు.

పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు రామకృష్ణ. వర్మగారు తన మిత్రుడి సహాయంతో వరంగల్ పంపించి కళాశాలలో చేర్పించాడు. డిగ్రీ పూర్తిచేసి, లా కోర్సులో చేరాడు రామకృష్ణ. తను చదువుకుంటూనే సాయంత్రం, సెలవు దినాలలో పదవ తరగతి పిల్లలకు చదువు చెపుతూ కొంత సంపాదించడం ప్రారంభించాడు. తన ఖర్చులకు పోను కొంత సొమ్ము ఇంటికి పంపిస్తున్నాడు. తమ్ముడ్ని , చెల్లెళ్ళనూ చదివిస్తున్నాడు.

కాల చక్రం గిర్రున తిరిగి పదిహేను సంవత్సరాలు ఇట్టే గడిచి పోయాయి. రామకృష్ణ ఇప్పుడు వరంగల్ నగరంలో ప్రముఖ న్యాయవాది.తమ్ముడు మోహన్ డాక్టర్.ముగ్గురు చెల్లెళ్ళు ప్రభుత్వ ఉపాధ్యాయినీలుగ పని చేస్తున్నారు.

అందరి పెళ్ళిళ్ళు జరిగాయి. అన్నదమ్ములిద్దరు హన్మకొండలో చక్కని భవనం కట్టించుకొని తల్లిదండ్రులను తమతోనే

వుంచుకున్నారు. వర్మగారు తన ఉద్యోగ విరమణ తరువాత పుట్టిన ఊరు వెళ్ళి దంపతులిద్దరు హాయిగా విశ్రాంతి తీసుకుంటున్నారు. రామకృష్ణ జీవితం ఆ ఊరి వారివారందరికు ఆదర్శమైంది. ఎందరో పేద పిల్లలు చదువుపట్ల శ్రద్ధ కలిగిపనులు చేస్తూ చదువుకున్నారు, చదువుకుంటున్నారు. ఊరంతా విద్యాసుగంధం వ్యాపించింది.

- మండవ సుబ్బారావు
9493335150

## అనితర సాధ్యాలు...సంగం లక్ష్మీబాయి సేవలు

### జూన్ 3...సంగం లక్ష్మీబాయి వర్ధంతి

తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు స్వాతంత్ర్య సంగ్రామంలో మహిళలను ముందుండి నడిపించిన ధీర వనిత ఆమె. బాలికల, స్త్రీల సంక్షేమం కోసం నిరంతరం తపించి, జీవితాంతం చిత్త శుద్ధితో పాటుపడిన సేవా నిరతికి ప్రతిరూపం ఆమె. స్వాతంత్ర్య సమర యోధురా లుగా తామ్రపత్ర గ్రహీత ఆమె. శాసన సభ్యురాలిగా, విద్యా మంత్రిణిగా, ఆంధ్రప్రదేశ్ సామాజిక,



సంక్షేమ సలహా బోర్డు కోశాధికారిణిగా, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనర్‌గా, ఆంధ్ర మహిళా సభ సభ్యురా లిగా, అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాధ్యు రాలిగా సమర్ధ వంతంగా పనిచేసి, ప్రశంసలు అందుకున్న బహుముఖ ప్రజ్ఞా శాలి ఆమె. ఆమే ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభ సభ్యురాలైన తొలి మహిళగా గుర్తింపు పొందిన సంగం లక్ష్మీబాయి.

సంగం లక్ష్మీబాయి(జూలై 27, 1911 - జూన్ 3, 1979) 1911, జూలై 27 న ఘటకేసర్ సమీపం లోని ఒక కుగ్రామంలో జన్మిం చారు. బాల్యం లోనే తల్లి దండ్రులు, చిన్నతనం లోనే వివాహమై భర్త చని పోవడంతో ఆమె అనాథ అయ్యారు. చాలా చురుకైన బాలిక కావడంతో మద్రాసు ఆంధ్ర మహిళా సభలో చదువుకునే అవకాశం లభ్య మైంది. కార్వే విశ్వ విద్యాల యం, ఉన్నవ లక్ష్మీ బాయమ్మ ప్రారంభించిన శారదా నికేతన్, మద్రాసు ఆర్ట్స్ కళాశాలలో చదువు కున్నారు. అక్కడ ఉన్నత చదువుల అనంతరం తిరిగి హైదరాబాద్‌కు చేరు కున్నారు. నారాయణ గూడలో ఉన్న రాజా బహదూర్ వెంకట్రామి రెడ్డి ఉమెన్స్ కాలేజ్ హాస్టల్ బాధ్యతలు చూసు కుంటూనే మరోవైపు స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఎంతోమంది మహిళలను ఉద్యమాల్లో భాగస్వాములను చేశారు.

ఆమె సాంఘిక సేవలోనే పూర్తి సమయం వెచ్చించి ఆ తర్వాత రాజకీయాలలో చేరారు. ఆమె విద్యార్థిగా ఉన్న రోజులలో సైమన్ కమీషన్ ను వ్యతిరే కించారు. ఉప్పు సత్యాగ్రహం (1930-31) లో క్రియాశీలంగా పాల్గొని ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించారు.

స్వామి రామానందతీర్థ ఆధ్వర్యంలో సాగిన నిజాం వ్యతిరేక ఉద్యమంలో ముఖ్య పాత్ర వహించారు. 1932లో శాసనోల్లం ఘనలో పాల్గొని అరెస్ట్ అయి రాయవెల్లూరు జైలులో శిక్ష అనుభవించారు. ఆమె వినోభా భావే యొక్క తొలి పాద యాత్రకు తెలంగాణ లో సారథ్యం వహించారు. 1950లో భూదానోద్యమ యాత్ర కోసం తెలంగాణకు వచ్చిన ఆచార్య వినోబా బావే ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించారు. ఆయన సందేశాన్ని ప్రజల్లోకి తీసు కెళ్లడంతో పాటు 16 గ్రామాలు తిరిగి 314 ఎకరాల భూమిని సేకరించారు. 1947-48లో తెలంగాణ విమోచనో ద్యమం లోనూ పాల్గొన్నారు. విమోచన అనంతరం సేవా కార్యక్ర మాలలో పాల్గొన్నారు.

ఆమె 1952 లో నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. బూర్గుల రామకృష్ణారావు కేబినెట్‌లో విద్యాశాఖ సహాయ మంత్రిగా 1954 నుంచి 1956 వరకు బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె హయాంలోనే తెలంగాణ జిల్లాల్లో బాలికల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు ప్రారంభ మయ్యాయి. మంత్రిగా సంపాదన మొత్తాన్ని స్త్రీ సేవాసదన్‌కు ఉపయోగించారు. 1955లో దాన్ని తన సహచరు లైన కేవీ రంగారెడ్డి, ఎ.శ్యామలా దేవి, పి.లలితాదేవి, పాశం పాపయ్య, ఎం.భోజ్‌రెడ్డితో కలిసి ఇందిరా సేవా సదన్‌గా రిజిస్టర్ చేయించారు. తద్వారా అనాథ మహిళలు, శిశువులకు ఉచిత విద్యనందించారు. సంతోష్ నగర్ చౌరస్తాలో ప్రస్తుతం ఐ.ఎస్.సదన్ గా పిలవబడుతున్న ప్రాంతంలో ఆమెకు రెండెకరాల స్థలంలో ఇల్లుండేది. తమ సొంత ఇంటిలోనే అనాథ శరణాల యాన్ని ప్రారంభించారు. అదే కాకుండా రాధికా మెటర్నిటీ హోమ్, వసు శిశువిహార్, మాశెట్టి హనుమంతు గుప్తా బాలికల ఉన్నత పాఠశాలల యొక్క స్థాపనలో ఆమె పాత్రలు మరిచి పోలేనివి.

లక్ష్మీబాయి సేవల గురించి తెలుసుకున్న నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా వచ్చి సాయం చేశారు. నాటి డిప్యూటీ సీఎం కొండా వెంకట రంగారెడ్డితో పాటు ఇందిరా గాంధీ కూడా సేవా సదనం నిర్వహణకు తోడ్పాటు అందించారు.

1957లో మెదక్ నియోజక వర్గం నుండి 2వ లోకసభకు ఎన్నికయ్యారు. 1962 లో 3వ లోకసభకు ఎన్నికయ్యారు. మూడవ సారి 1967లో 4వ లోకసభకు వరుసగా మెదక్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు.

హైదరాబాదు యాదవ మహా జన సమాజం అధ్యక్షురాలిగా, అఖిల భారత విద్యార్థి సంఘం ఉపాధ్యక్షు రాలిగా, హైదరా బాదు ఫుడ్ కౌన్సిల్, ఆంధ్ర యువతి మండలి అధ్యక్షు రాలిగా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమ సలహా బోర్డుకు కోశాధి కారిణిగా, హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగ కన్వీనరుగా ఉన్నారు. ఆమె పద్దెనిమిదేళ్ల పాటు ఆంధ్ర మహిళా సభ సభ్యురాలిగా ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెసు కమిటీ బాధ్యురాలిగా కొన్నాళ్లు పని చేశారు. స్వాతంత్ర్య సమర యోధురాలిగా గుర్తించిన భారత ప్రభుత్వం ఆమెకు తామ్రపత్రం ఇచ్చి గౌరవించింది. 1979లో మరణించే వరకు లక్ష్మీబాయి స్త్రీలు, బాలికల సంక్షేమం కొరకు నిర్విరామ, అసమాన కృషి చేశారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494



## బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**జనగామ జూన్ 02 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ, జనగామ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దస్మంత్ రెడ్డి ఆవిష్కరించారు. బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్ శివరాజ్ యాదవ్ బోనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంత శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, జిల్లా కార్యదర్శి మార్గ ఉపేందర్ జిల్లా అధ్యక్షులు మైపాల్ దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు తోకల హరీష్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు సతీష్ రమేష్ పాల్గొన్నారు.

### లాంఛనంగా ప్రారంభమైన
## వారాసిగూడ పోలీస్ స్టేషన్

**సికింద్రాబాద్ జూన్ 02 (ప్రజామంటలు):** వారాసిగూడ పోలీస్ స్టేషన్ శుక్రవారం లాంచనంగా ప్రారంభమైంది. బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఠాణా లో ఇంకా పూర్తి స్థాయి పర్నీచర్, తదితర ఏర్పాట్లు పూర్తికాకపోవడంతో ప్రారంభ కార్యక్రమం నిర్వహించలేదు. త్వరలోనే





ప్రారంభోత్సవం ఉంటుందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం కమ్యూనిటీ హాల్‌లోని సెకండ్ ఫ్లోర్ లో ఉన్న చిలకలగూడ ఏసీపీ కార్యాలయంలోనే వారాసిగూడ పోలీస్ స్టేషన్ ను తాత్కలికంగా నడిపిస్తున్నారు. రాష్ట్ర ఆవిర్భావదినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున స్టేషన్ కార్యకలాపాలను ప్రారంభించామని, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల విచారణ, నమోదు ప్రారంభమైందని ఇన్స్పెక్టర్ పి.శంకర్ తెలిపారు. స్టేషన్‌లో ముగ్గురు ఎస్.ఐ.లు సునీత, సుధాకర్, ప్రకాశ్ రెడ్డిలు నియమితులయ్యారు. ఈసందర్భంగా కార్పొరేటర్ కంది శైలజ, బీఆర్ఎస్ నాయకులు పాక సాయి, బాబా, రాజేశ్, జల సాయి, సాయి యాదవ్, యాద క్రాంతిలు స్టేషన్‌ను సందర్శించి ఇన్స్‌స్పెక్టర్ శంకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 3వ తేది నుండి రేషన్ డీలర్ల సమ్మె : జేఏసీ
### ఏ ఒక్క షాప్ డీలర్ బియ్యం పంపిణీ చేయొద్దు

**హనుమకొండ జూన్ 02 (ప్రజామంటలు):** జిల్లాలోని రేషన్ డీలర్ల న్యాయమైన హక్కుల సాధనకై మే నెలలో మన రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చినా కూడా ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎటువంటి జీ.ఓ. లు విడుదల కాలేదని, ప్రభుత్వము నుండి ఎటువంటి స్పందన రాని కారణంగా జేఏసీ ఆదేశానుసారం ఈ నెల 3వ తేది నుండి సమ్మె యధాతతంగా



కొనసాగుతుందని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి చిలగాని మోహన్, జిల్లా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. జేఏసీ సూచనల మేరకు.. మీ మీ గోదాం ల నుండి బియ్యం దిగుమతి చేసుకొని మీ ఈ పొస్ మిషన్ లను లాగిన్ కాకుండా ఏ ఒక్క షాప్ డీలర్ కూడా బియ్యం పంపిణీ చేయొద్దని తెలిపారు. మండల, సర్కిల్ అధ్యక్షులు మీ పరిధిలోని డీలర్లను సమన్వయం చేసుకొని మన జిల్లా లో సమ్మె ను విజయవంతం చేయాలని కోరారు. సమ్మె విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయొద్దని కోరారు.

## కమల నిలయంలో జాతీయ పతాక ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు
### మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా. బోగ శ్రావణి

**జగిత్యాల జూన్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జగిత్యాల్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ



కార్యాలయం కమల నిలయంలో జాతీయ పతాక ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి.

ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల్ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ హరి, జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్, నియోజకవర్గ నాయకులు శైలేందర్ రెడ్డి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరభత్తిని అనిల్ కుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, బిజెపి నాయకులు ఎల్ శేఖర్, పురెళ్ళ ప్రశాంత్, ఆకు బత్తిని మనోజ్, కళావతి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పందిల్ల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు

### మంచి నీటి సౌకర్యానికి రూ. 40,000 సహాయం అందించిన మంజులా రెడ్డి

**చిగురుమామిడి జూన్ 02 (ప్రజామంటలు):** హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగకి భక్తులకి, గ్రామస్తులు కి మంచి నీటి సౌకర్యం కొరకు గౌడ కులపెద్దలు సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి కి తెలపగా వెంటనే స్పందించారు. ఈరోజు ఎల్లమ్మ తల్లి గుడి వద్దకి వచ్చి మంచి నీటి సౌలభ్యం కొరకు కరెంటు మోటార్, పైప్ లు ఇతరత్ర వస్తులకి గాను 40,000/- వేల రూపాయలును గ్రామస్తులు, గౌడ కులస్తులు, పాలకవర్గం సమక్షంలో సర్పంచ్ కి అందచేశారు. సహాయం అడిగిన వెంటనే స్పందించి, సహకారం అందించిన మంజులరెడ్డి కి గౌడ కులస్తులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మంజులరెడ్డి మాట్లాడుతూ.... ఎల్లమ్మ తల్లి బోనాల పండుగలో నన్ను ఆహ్వానించి, నన్ను భాగ్యసౌమ్యం చేసినందుకు అందరకి ధన్యవాదములు తెలుపుతూ, ఎల్లమ్మ తల్లి బోనాల జాతర పండుగని ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్, గౌడ సంఘము అధ్యక్షులు





బొమ్మగాని ఏల్లయ్య, బొమ్మగాని అంజయ్య, బొమ్మగాని రవి, సతీష్ రాజిరెడ్డి, మధుకర్, శ్రీధర్, నారాయణ,సురేష్ తదితరులున్నారు.

### జూన్ 5న విజయ డైరి ముందు
# పాడి రైతుల ధర్నా జయప్రదం చేయండి

**చిల్పూర్ జూన్ 02 (ప్రజామంటలు):**మండలంలోని కృష్ణాజిగూడెం గ్రామంలో సోసైటీ ఉపాధ్యక్షులు సంగి రమేష్ అధ్యక్షతన సమావేశంలో తెలంగాణ విజయ డైరీ పరిరక్షణ సమితి జిల్లా



నాయకులు సాదం రమేష్ మాట్లాడుతూ పాడిరైతులకు ప్రభుత్వం తరుపున అందిచలసిన 4 రూపాయలు ఇన్సెంట్. పశువుల ఇన్సూరెన్స్. తదితర సమస్యలు పరిష్కారం చేయడంలో విజయడైరి విఫలమైనది అన్నారు.

పాలు అధికంగా ఉన్నప్పటికీ డైరి అధికారులు రైతులను ప్రోత్సహించకుండ కాలయాపన చేస్తుంటే రైతులు ప్రైవేట్ డైరిలను ఆశ్రయిస్తున్నారు అన్నారు. కావున టిఎస్ పరిరక్షణ సమీతి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమంకు పిల్పునివ్వడం జరుగుతుంది. జిల్లాలోని పాడిరైతులందరు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పాడిరైతులకు ప్రభుత్వం లీటర్ 4రూపాయిల ఇన్స సెంట్ గత మూడు సంవత్సరాలుగా చెల్లించడం లేదు మరియూ పశువుల ఇన్సూరెన్స్ పథకం కూడ లేదు.

లోన్ తీసుకున్న వారికీ డైరి తరుపున 10 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం లేదు పాడిరైతుల సమస్యలు పరిష్కరించాలని జూన్ 5 న ఉదయం 11 గంటలకి లాల పేట విజయ డైరీ వద్దకు పాడి రైతులు అందరూ వచ్చి ఈ ధర్నాలో జిల్లాలోని పాడిరైతులు అందరు పాల్గొనాలి తెలిపారు.

### తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది సందర్భంగా
# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా కార్యక్రమం

**ఎల్కతుర్తి జూన్ 02 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి బస్టాండ్ కూడలి వద్ద సోనియాగాంధి చిత్రపటానికి పాలాభిషేకం ఘనంగా



నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది



సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా కార్యక్రమం నిర్వహించారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగారపు స్వరూప వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శీలం అణికుమార్, నితిన్, ప్రమీల, రజిత, మరియా, సాంబలక్ష్మీ, కిరణ్, రాధ, మొగిలి, రాజయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో
# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....

**స్వర్గీయ బిజెపి కేంద్రమంత్రి సుష్మా స్వరాజ్ చిత్రపటానికి పాలాభిషేకం...**



**జగిత్యాల జూన్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జగిత్యాల తహసిల్ చౌరస్తా వద్ద భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా జరువుకొన్నారు. అనంతరం, తెలంగాణ రాష్ట్రం కోసం ఆహొనిశాలు కృషిచేసిన స్వర్గీయ బిజెపి పార్లమెంటు సభ్యురాలు కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి. స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణా సాధనకు ఆత్మ బలిదానాలు చేసుకున్న త్యాగ ధనులకు నివాళులు అర్పించారు.

# జూన్ 3న బాసర నుండి ప్రారంభమయ్యే గోదావరి యాత్ర

**ధర్మపురి జూన్ 02 (ప్రజామంటలు):** జూన్ 3 న బాసర నుండి ప్రారంభమయ్యే గోదావరి యాత్ర జూన్ 5న ధర్మపురి చేరు కుంటున్న సందర్భంగా పెద్ద ఎత్తున తరలిరావాలని



తెలియజేయడమైనది. బిజెపి జాతీయ నాయకులు పోల్సని మురళీధర్ రావు ఆధ్వర్యంలో నిజాంబాద్ జిల్లా కందకుర్తి నుండి ప్రారంభమై 8వ తేదీన బాసరలో ముగుస్తున్న సందర్భంగా ధర్మపురిలో గోదావరి పరిరక్షణ గోదావరిని కాపాడుకొని రాబోయే రోజుల్లో ఉపయోగపడే విధంగా చేయడంలో భాగంగా ఈ యాత్ర ఉద్దేశమని అన్నారు.

స్థానిక గాంధీ చౌక్‌లో గోదావరి యాత్ర పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గోదావరి యాత్ర హారతి జిల్లా కన్వీనర్ పెల్లి శ్రీనివాస్ జిల్లా యాత్ర ప్రముక్ పన్నీర్ రవీందర్, గోదావరి హారతి ఉత్సవ సమితి సభ్యులు సంగి నరసయ్య, ఓరుగంటి చంద్రశేఖర్, గాజు భాస్కర్, బండారి సత్య నారాయణ, స్తంభంకాడి శ్యామ్ పిల్లర్లు సురేందర్, ఆకుల శ్రీనివాస్, దోనకొండ నరేష్,తోట సిద్దు, కసెట్టి హరీష్ అపం శ్రీనివాస్,అసం సురేష్ మామిడి శ్రీకాంత్, పోతు వెంకటేష్, వెల్గందుల ప్రణీత్ బండారి గణేష్ చితోజి శ్రవణ్, కశెట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

### గ్రామ గ్రామాన
### జాతీయ పతాకాలు ఆవిష్కరణ

**హుజురాబాద్ జూన్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల వేడుకలు హుజురాబాద్ డివిజన్‌లోని అన్ని మండలాలలో ప్రజాప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు జాతీయ పతాకాలను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు హుజురాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు ఆసుపత్రులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అలంకరింప చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ఆసుపత్రులు రంగురంగుల దీపాలతో చక్కగా అలంకరింపజేశారు. హుజురాబాద్ కేసీ క్యాంపులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ హరి సింగ్, ఏసీపీ కార్యాలయంలో ఏసీబీ కోట్ల వెంకటరెడ్డి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి, సర్కిల్ కార్యాలయంలో సిఐ బొల్లం రమేష్, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సిహెచ్ కోమల్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ గుండా సునీత, ఎంఆర్సి లో ఎంఈఓ కెవి నరసింహారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాణి, మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ గందె రాధిక, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొండల్ రెడ్డి, ఐసిడిఎస్ కార్యాలయంలో ఇన్చార్జ్ సిడిపిఓ భాగ్యలక్ష్మి, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జాతీయ పతాకాలను ఆవిష్కరింప జేసి మితాయిలను పంచిపెట్టారు.

అమరవీరుల స్థూపం వద్ద అన్ని పార్టీలకు చెందిన నాయకులు నివాళులర్పించారు.

## ఈ నెల 17న తీగల వంతెన ప్రారంభోత్సవం
### కేటీఆర్‌ను ఆహ్వానించిన మంత్రి గంగుల

**కరీంనగర్ జూన్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కరీంనగర్ పట్టణంలోని మనేరు వాగుపై నిర్మించిన తీగల వంతెనను ఈ నెల 17న ప్రారంభించనుండగా,



ముఖ్య అతిథిగా హాజరు కావాలని రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మంత్రి గంగుల ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ను సిరిసిల్ల లో కలిసి మంత్రి గంగుల కమలాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి వెంట ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవి శంకర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, నగర మేయర్ సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపా రాణి – హరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనలో
## పెన్షనర్ల పాత్ర ఎంతో గొప్పది

**అధ్యక్షులు ఎల్ల గంగరాజం**

**జగిత్యాల జూన్ 02 ( ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సాధనలో అన్ని వర్గాలతో సమానంగా పెన్షనర్లు చేసిన పోరాట ఫలితమే నేటి



దశాబ్ది ఉత్సవాలను సంతోషంగా జరుపుకొంటున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు ఎల్ల గంగరాజం అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాత్రతో కదిలిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు తమ జగిత్యాల ఆఫీస్ ఎదుట తెలంగాణ జెండాను ఆవిష్కరించి ఆత్మవిశ్వాసంతో తెలంగాణ ప్రత్యేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షులు గంగరాజం మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రతి ఒక్కరి ఆకాంక్ష అన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో పెన్షనర్లు తమ వయసును మరిచి రాష్ట్ర సాధనలో పాల్గొన్నారని అన్నారు. ఇంతటి కష్టాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ గుర్తించారని అందుకే మన కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైన తట్టుకొని పెన్షనర్ల కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం సభ్యులు రవీందర్, ధరన్ బాబు, మల్లికార్జున్, రవీందర్, విట్టల్ తోపాటు పలువురు ఉన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాసభను
# విజయవంతం చేయాలి

**మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంఛార్జి: రుద్రారపు రాంచందర్**

**సైదాపూర్ జూన్ 02 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ సైదాపూర్ మండల కేంద్రంలోని ఎస్సి వర్గీకరణ చట్టబద్దత సాధనకై ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహసభను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇంఛార్జి రుద్రారపు రాంచందర్ పేర్కొన్నారు. శుక్రవారం సైదాపూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ 29ఏండ్ల ఉద్యమ కాలంలో మాదిగల కోసం, సమాజం కోసం సాధించిన ఫలితాలు తెలిపారు.



జూన్ 5న సాయంత్రం 5:00 గంటలకు కరీంనగర్‌లోని కలెక్టరేట్ ముందు రెవెన్యూ గార్డెన్ నిర్వహించే మహా సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ హాజరు అవుతారని కావున సైదాపూర్ మండలం నుంచి మాదిగ, మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపు నిచ్చారు.

### ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా
## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**సైదాపూర్ జూన్ 02 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సైదాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బావుసింగ్, ఎమ్మార్సీలో ఎంఈఓ వెంకటనర్సింహ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎఓ వైదేహి, ఐకేపీ కార్యాలయంలో ఏపిఎం కుమారస్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఆరోగ్యం, సహకార సంఘం బ్యాంకు ఆధ్వర్యంలో మేనేజర్



అర్చన జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది. అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో సర్పంచ్లు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లెని రవిందర్ రావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు జాతీయ జెండాలను ఎగురవేశారు.

# జనగామలో ప్రారంభమైన "రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు"

**జనగామ జూన్ 2 (ప్రజామంటలు):** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూమాలలు వేశారు. అమర వీరుల స్తూపం వద్ద నివాళు లర్పించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జనగామ జిల్లా అభివృద్ధి నివేదికను చదివి వినిపించారు. జిల్లాలో గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ టి రాజయ్య, జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, జెడ్పీ టీసీ లు, జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, వివిధ శాఖల అధికారులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### సిపిఐ ఆద్వర్యంలో వేడుకలు............

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు జనగామ జిల్లా సిపిఐ జిల్లా కార్యాలయంలో జాతీయ జండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిందని, స్వరాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలు గొప్పవని అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా కళా కారులు జి.కృష్ణ, నాయకులు అది సాయన్న, ఆకుల శ్రీనివాస్, మెటె శ్రీశైలం, యెంద్రు వైకుంఠం, కెమిడి మల్లయ్య, దయా నగేశ్, సుదర్శన్, కొంపెల్లి విజయ, ఎం.డి.జమీలా, తంద్ర యశోద, కొంపెల్లి ఎల్లయ్య, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో.....

ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ నియోజకవర్గ కార్యాలయంలో పీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ జాతీయ జెండా ఆవిష్కరించారు. జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరావేశారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు ఉడుత రవి జనగామ మున్సిపల్ కౌన్సిలర్ వంగళ కళ్యాణి సీనియర్ నాయకులు వడ్లకొండ పిఎసిఎస్ డైరెక్టర్ వంగళ మల్లారెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి ఎన్ ఎస్ యుఐ మాజీ జిల్లా అధ్యక్షులు జక్కుల వేణు మాదావ్ ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు చింతకింది మల్లేష్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండీ మాజిద్ జనగామ పట్టణ అధికార ప్రతినిధి వేముల మల్లేష్, పట్టణ ఉపాధ్యక్షులు సుల్తాన్ గోవింద్ రెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్ నాయకులు రంగు రవి పూల సుధాకర్, వేమల రాజు మోర్తల ప్రభాకర్, మోటే లింగయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సౌద మహేష్, కొండ శ్రీను, మేకల సమ్మయ్య, సోషల్ మీడియా కో కన్వీనర్, ఫయాజ్, గంగ భవాని, దేవర సత్య నారాయణ, మహేశ్వరం శ్రీనివాస్, పులిగిల్ల శివ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పిసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జనగామ కొమ్మూరి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చిత్రపటానికి పిసిసి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 14 వందల మంది అమరుల ఆత్మబలిదానానికి చెల్లించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన













శ్రీమతి సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, డీసీసీ జనగామ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహరెడ్డి, చారబుడ్ల దయాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, పిఎసిఎస్ వడ్లకొండ డైరెక్షన్ వంగాల మల్లారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కళ్యాణి జనగామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోటే శ్రీనివాస్ జనగామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల నర్సిరెడ్డి, ఆలేటి సిద్దిరాములు, బోట్ల నర్సింగరావు, నాగులపల్లి శ్రీనివాస్, ఎస్.సి. సెల్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయలక్ష్మి, పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, జాయ మల్లేష్, బండారు శ్రీనివాస్, వెంకిర్యల గ్రామ మాజీ సర్పంచ్ కాల్లే ఉప్పలయ్య, జనగామ మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గజె అనిల్, ముదిరాజ్ యండి గౌస్, కడారు ప్రవీణ్, మోర్తాల ప్రభాకర్, బోరేల్లి సిద్దులు తాటి కనుక స్వామి పసరమట్ల గ్రామ అధ్యక్షులు దేవులపల్లి నారాయణ, ముచ్చాల రాజిరెడ్డి గంగ భవాని, ఎస్టి సెల్ జనగామ పట్టణ అధ్యక్షులు కోటా నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, అర్షద్, నర్మెట్ట టౌన్ యూత్ అధ్యక్షులు ప్రజ్ఞపురం శ్రీధర్ ,యండి ఇస్మాయిల్, కన్నబోయిన గూడెం మాజీ సర్పంచ్ లక్ష్మి యండి ,మునిబేగం కరెముల రవి కుమార్ పిక్క బీరప్ప మోటే మల్లేష్ ఉదయ్ సానిక శ్రీశైలం ఎదునురి యాదగిరి ముక్కెర రాజేష్ యాదవ్ బుస్స అంజయ్య, గంగుల శ్రీనివాస్ రెడ్డి, లింగాల రాజిరెడ్డి , బానోత్ బన్సి ,బానోత్ బిక్షపతి, పిడుగు రమేష్, సక్రు నాయక్ నిడిగొండ ముచ్చాలు బుస హుసేన్ కుమార్, యండి ఖాసిం,యండి అయూబ్ దేవునురి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ పట్టణ కేంద్రం లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు బక్క రవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చాడగొండ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి కరుణాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవదానం, భాస్కర్, సందీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎబివి హైస్కూలులో....

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక గవర్నమెంట్ ఎయిడెడ్ ఎబివి హైస్కూల్‌లో సెక్రటరీ, కరస్పాండెంట్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ శోభ కిరణ్, నరసింహారెడ్డి, నాగరాజు, లగిశెట్టి విజయ్, ఎర్రం రాజ్యలక్ష్మి, దూడల సంపత్ గౌడ్, రమాదేవి తదిరులు పాల్గొన్నారు.

# ప్రజానీకానికి దశాబ్ది ఉత్సవాలు కావు

### ఇవి కేవలం అధికార పార్టీకి మాత్రమే ఉత్సవాలు

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**మల్లాపూర్ జూన్ 02 (ప్రజా మంటలు):** ముత్యం పేట చక్కెర ఫ్యాక్టరీ ముందు నల్ల జెండాలతో నిరసన చేపట్టిన కాంగ్రెస్ నాయకులు మరియు రైతు నాయకులు జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు మరియు రైతు నాయకులు సంయుక్తంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనగా నల్ల జెండాలతో కార్యక్రమాలు చేపట్టారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.... మల్లాపూర్ మండలం ముత్యం పేటలో నడుస్తున్న చక్కెర ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుదే అని, దశాబ్ది ఉత్సవాలు అనేవి అధికార పార్టీ నేతలకు ప్రజా ప్రతినిదులకే పరిమితం అయిందనీ రాష్ట్ర ప్రజానీకానికి మాత్రం అసమర్ధ పాలనకు బలి అవుతున్నారని జువ్వాడి కృష్ణారావు అన్నారు.. ఇది కోరుట్ల ఎమ్మెల్యే అసమర్ధతకు మెతక పనితీరుకు నిదర్శనం అని అన్నారు.నాలుగు సార్లు ఎమ్మెల్యే అయినా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆయన వ్యక్తిగత అభివృద్ధి,పనుల మీద కమీషన్లు దండుకోవడం మీద ఉన్న దృష్టి చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ మీద కానీ,అభివృద్ధి మీద



లేదని అన్నారు. రైతు నాయకులు మాట్లాడుతూ కల్వకుంట్ల కవితను ఎంపిని చేస్తే వందరోజుల్లో గెలిపిస్తాను అని కవిత హామీ ఇచ్చి మాట తప్పి రైతుల ఆగ్రహానికి గురై ఓటమి పాలయ్యారని, చక్కెర ఫ్యాక్టరీ నడిస్తే వేలాది రైతు కుటుంబాలు, ఫ్యాక్టరీ ఉద్యోగులు,కార్మికులు బాగుపడతరని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే మొద్దు నిద్ర వదిలి ఫ్యాక్టరీ పునరుద్ధరణ అయ్యేలా చూడాలని రైతులు అన్నారు. లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో కవిత ఓటమి లాగానే కోరుట్ల ఎమ్మెల్యేకు కూడా ఓటమి తప్పదని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణ రెడ్డి, వేంపెట ఉప సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, కొమిరెడ్డి లింగా రెడ్డి, కొత్తపల్లి రాజీ రెడ్డి, డా. బెజ్జారపు శ్రీనివాస్, అడ్వకేట్ అబ్దుల్ హాఫీజ్, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మెట్ పల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి సురేందర్ రెడ్డి, నాయకులు కొత్త పల్లి రాజీ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు తుపాకుల భాజన్న, రాం ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మ్యాకల నర్సయ్య, కంభ సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# వచ్చే దశాబ్ద కాలానికి ప్రణాళికలు రూపొందిస్తాం

### దశాబ్ది ఉత్సవాలను గర్వంగా, ఘనంగా జరుపుకుందాం

### అభివృద్ధి, సంక్షేమంలో మేటి

### తెలంగాణకు ఏ రాష్ట్రం లేదు సాటి

### తొమ్మిదేళ్ళ రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని విశ్లేషించిన

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

**హైదరాబాద్ జూన్ 02 (ప్రజామంటలు):** స్వరాష్ట్రం సిద్ధించిన తొమ్మిదేళ్ల కాలంలోనే అభివృద్ధి సంక్షేమ రంగాల్లో యావత్ భారతదేశం గర్వించే స్థాయికి తెలంగాణ రాష్ట్రం చేరుకుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మేటిగా నిలిచిందని దేశవ్యాప్తంగా ఏ ఒక్క రాష్ట్రం కూడా తెలంగాణకు సాటి రావని వినోద్ కుమార్ తెలిపారు. తొమ్మిదేళ్ళ రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని వినోద్ కుమార్ విశ్లేషించారు. 2014 సంవత్సరంలో రాష్ట్ర వార్షిక బడ్జెట్ 40,000 కోట్లు కాగా ప్రస్తుతం రాష్ట్ర వార్షిక బడ్జెట్ రెండున్నర లక్షల రూపాయలకు చేరుతుందని వినోద్ కుమార్ తెలిపారు.

రాష్ట్ర తలసరి ఆదాయం ప్రస్తుతం రూ. 3 లక్షల 15 వేల 115 చేరుకుందని, ఇది గతంలో రూ. 93 వేల 151 ఉండేదని వినోద్ కుమార్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సహా అనేక ప్రాజెక్టులను నిర్మించడం ద్వారా రాష్ట్రంలో సాగు విస్తీర్ణం



పెరిగిందని, దీంతో వరి ధాన్యం ఉత్పత్తి నాలుగు మిలియన్ టన్నుల నుంచి 13 మిలియన్ టన్నులకు పెరిగిందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. పుష్కలంగా సాగు నీటి సౌకర్యం వల్ల రాష్ట్రంలో మాగాణం రెండు కోట్ల ఎకరాలకు చేరుకుందని, అదనంగా కోటి ఎకరాలకు సాగు నీరు అందించడం రికార్డ్ అని, వ్యవసాయానికి రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు వినోద్ కుమార్ తెలిపారు. రైతు బంధు, రైతు బీమా రైతుల భవిష్యత్తుకు బాటలు వేశాయని వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో 1,002 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేశామని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు కేవలం 298 గురుకులాలు మాత్రమే ఉండేవని వినోద్ కుమార్ పేర్కొన్నారు. వైద్య, ఆరోగ్యంలో రాష్ట్ర గణనీయమైన ప్రగతిని సాధించిందని, కేసిఆర్ కిట్, కేసిఆర్ న్యూట్రిషన్ కిట్, డయాగ్నొస్టిక్ సెంటర్స్, బస్తీ దవాఖానాలు, 33 మెడికల్ కాలేజీలు, వైద్యుల నియామకాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణను మెరుగుపరచడం వంటి అనేక పురోగతిని సాధించామని వినోద్ కుమార్ తెలిపారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలో రెప్పపాటు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా సాగుతోందని అన్నారు. పరిశ్రమల స్థాపనలో రాష్ట్రం ఎంతో ప్రగతిని సాధించిందని, ఐ టీ రంగంలో రాష్ట్రం దూసుకెళ్తోంది అని వినోద్ కుమార్ అన్నారు. వివిధ వర్గాలకు పెన్షన్లు ఇస్తూ, పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ, రాష్ట్రం సంక్షేమ బాటలో పయనిస్తోంది అని వినోద్ కుమార్ తెలిపారు. అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధిస్తూ, ప్రణాళికా బద్ధంగా రాష్ట్రం పురోగతి సాధిస్తోంది అని, గడిచిన తొమ్మిదేళ్ళ అనుభవాలతో, రానున్న పదేళ్ల కాలానికి ప్రణాళికలు రూపొందించి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని వినోద్ కుమార్ వివరించారు.



అమరవీరుల స్థూపం ఆరపేట్ మెట్ పల్లిలో నివాళి అర్పణలో పాల్గొన్న తుల గంగవ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ తుల రాజేందర్, పుపాల లింబాద్రి మెట్ పల్లి బార్ అసోషియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ ప్రభాకర్, జి. రాజారెడ్డి రైతు నాయకులు




జిల్లా కేంద్రంలోని భారతీయ నాగరికత విద్యా సమితి అనుబంధ సంస్థలు ఎస్ఎస్ఎస్ ఎం.డి.జి. స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్, శ్రీవాణి సహకార జూనియర్ కళాశాల, ఎస్.కె.ఎల్.ఎన్. రావు బిఈడి కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్ల పంపిణీ చేపట్టారు. అనంతరం ఆవిర్భావ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



మెట్‌పల్లి మండల వెల్లుల్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ సదర్భంగా సర్పంచ్ గూడూరు రజిని తిరుపతి జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మెర్గ అశోక్ గౌడ్, వార్డు మెంబెర్స్ అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్, గ్రామప్రజలు పాల్గొన్నారు.



తరిగొప్పుల తెలంగాణ రాష్ట్ర దశాబ్ద సందర్భంగా తహసీల్దార్ కార్యలయములో ఎమ్మార్వో హరిప్రసాద్, జేండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఆర్ఐ రవీందర్, తరిగొప్పుల పోలీస్ శాఖ వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తెలంగాణ

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**మహాదేవపూర్ జూన్ 03 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ



కార్యాలయం ఆవరణలో 10వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ శ్రీపతి బాపు జాతీయ జెండా ను ఆవిష్కరించారు ఎందరో వీరులు అమరుల త్యాగం ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం తొమ్మిది ఏండ్లలో అద్భుత విజయాలు సాధించిందని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మమత, ఎంపీపీ బి. రాణిబాయి, వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కూర తోట శ్రీహరి, మెరుగు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారులను

## సన్మానించిన బీజేపీ నేతలు

**మెట్ పల్లి జూన్ 02 (ప్రజామంటలు):** పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను శుక్రవారం జాతీయ జెండాలను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక



రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జేఏసీ చైర్మన్ సౌడాల కమలాకర్, కో-కన్వీనర్ గంగా శ్రీనివాస్లను బీజేపీ నేతలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, కోరుట్ల నియోజకవర్గ బీజేపీ నాయకురాలు జెఎన్ సునిత, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, బీజేపీ పట్టణాధ్యక్షుడు బోడ్ల రమేశ్, పార్లమెంట్ కో-కన్వీనర్ సదాశివ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మీనా, పూదరి నిశాంత్, ఇల్లెందుల కృష్ణమాచారి, దొనికెల నవీన్, మద్దెల లావణ్య, కొండెపు శ్రీనివాస్, మిట్టపల్లి కృష్ణమూర్తి, నరేందర్ రెడ్డి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## తార్నాకలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం

**సికింద్రాబాద్ జూన్ 02 (ప్రజామంటలు):** జూన్ 10న హైదరాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.ఎఫ్, ఎం.ఎస్.పీ. అనుబంధ సంఘాల సమావేశం జరగనుంది. ఈమేరకు సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి వందలాదిగా తరలిరావాలని ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం తార్నాక డివిజన్ శాంతినగర్ బస్తీలో సన్నాహక సమావేశం జరిగింది. దప్పు మల్లికార్జున్, నాచారం బలరాం జ్ఞానేశ్వర్, నరహరి, ఎల్లయ్య, అరుణ్, శివ, ఉపేందర్, వరప్రసాద్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు పాండు ముదిరాజ్ మృతి

**సికింద్రాబాద్ జూన్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక సేవకులు మల్కాజిగిరికి చెందిన పొట్లకాయల పాండు ముదిరాజ్ (64) అనారోగ్యంతో శుక్రవారం గాంధీ ఆసుపత్రిలో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తెలంగాణ ఉద్యమకాలంలో అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న పాండు సామాజిక సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనేవారని ఆయన సన్నిహితులు పేర్కొన్నారు. పాండు కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పాండు అంత్యక్రియలను శనివారం మల్కాజిగిరిలోని పటేల్ నగర్ హిందూస్మశాన వాటికలో నిర్వహిస్తారు. పాండు మృతి పట్ల ముదిరాజ్ నాయకులు పొట్లకాయల వెంకటేశ్వర్లు, గణేశ్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్, దుర్గా ప్రసాద్, తదితరులు సంతాపం వ్యక్తం చేసి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**బీర్పూర్ జూన్ 02 (ప్రజామంటలు):** బీర్పూర్ మండల కేంద్రంలోని ఆసునూరి గూడెంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు పూరి



గుడిసెలు దగ్ధం అయి బంగారు ఆభరణాలు, మరియు నగదు పూర్తిగా కాలిపోగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, ప్రభుత్వపరంగా అండగా ఉంటామని డబల్ బెడ్ రూమ్ మంజూరులో ప్రాధాన్యం కల్పిస్తామని అన్నారు. ఆర్థిక సహాయంగా 10 వేల రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే వెంట కేడిసిసి జిల్లా మెంబర్ రామ్ చందర్ రావు, సర్పంచ్ శిల్ప రమేష్, నాయకులు కొలుముల రమణ, ముక్క వెంకటేష్ యాదవ్, రమేష్, సుమన్, కృష్ణ రావు తదితరులున్నారు.

## కిషన్ రెడ్డిపై గవర్నర్ బండారు దత్తాత్రేయ అసహనం, ఆవేదన

**హైదరాబాద్ జూన్ 02 (ప్రజామంటలు):** తాను హైదరాబాద్‌లో ఉన్న విషయం తెలిసి కూడా గోల్కొండ కోటలో కేంద్ర సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావోత్సవాలకు తనను ఆహ్వానించక పోవడంపై



అసంతృప్తి. తాను ఒక రాష్ట్రానికి గవర్నర్, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తిగా కూడా తనను గుర్తించకపోవడం సరి కాదని మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా దత్తాత్రేయ ఆవేదన వ్యక్తం చేసారు.



సికింద్రాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికార సమితి ( టీపీఆర్ఎస్) కార్యదర్శిగా కొత్వాల్ సాయికుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన టీపీఆర్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు సింగారం ప్రేమ్ కుమార్

## దశాబ్ది ఉత్సవాల్లో ఎగిరిన మువ్వన్నెల జెండా

**మెట్‌పల్లి జూన్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించారు. మెట్పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయము, ప్రభుత్వ సామాజిక, వైద్యశాలలో స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వినోద్ కుమార్, సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ రాణవేని సుజాత, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, విద్యుత్ శాఖ తదితర కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.



# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం

### డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి జూన్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ధర్మపురి లోని స్థానిక నంది విగ్రహం వద్ద జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (మాజి జెడ్పీ చైర్మన్) ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీ బలహీన పడుతుందని తెలిసినప్పటికీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నేరవేర్చే విధంగా పార్లమెంట్లో బిల్లును పాస్ చేయించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాకారం చేసిన మహనీయమైన వ్యక్తి శ్రీమతి సోనియా గాంధీ గారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినప్పటికీ రాష్ట్రంలోని దళితుల జీవితాలలో ఎటువంటి మార్పు రాలేదని, ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎంత మంది పేదవారికి డబుల్ బెడ్రూం ఇల్లు,మూడు ఎకరాల భూమి, దళిత బంధు ఇచ్చారో చెప్పాలనీ,కేవలం హంగులు ఆర్భాటాలకు మాత్రమే బి.ఆర్.ఎస్ పార్టీ పరిమితం అయింది తప్ప పేదవారికి ఈ పది సంత్సరాలలో చేసింది ఏమి లేదని,తెలంగాణ ఉద్యమంలో అమరులైన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వచ్చే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సోనియా గాంధీ గారికి కానుకగా ఇస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ 1 జైన ఎంపిటిసి కుంట సుధాకర్,ధర్మపురి నియోజకవర్గ యువజన



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాందెని మొగిలి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, కౌన్సిలర్ గరిగె అరుణ రమేష్, కౌన్సిలర్ జక్కు పద్మ రవీందర్, కౌన్సిలర్ సంగన బట్ల సంతోషి దినేష్, ధర్మపురి మండల బి.సి. సెల్ అధ్యక్షులు మల్లేష్, సీపతి సత్తెన్న, కస్తూరి శ్రీనివాస్, అయ్యోరి మహేష్, టౌన్ అధ్యక్షులు అప్పం తిరుపతి,సుముక్, చిలుముల లక్ష్మణ్, స్తంభం కాడి గణేష్, షబ్బీర్, మల్లేష్ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోచయ్య, ప్రశాంత్ సుమంత్, శ్రీకాంత్, ఇష్తికర్, హరీశ్, కమలాకర్, దూడ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలను నిలిపివేయాలని వినతి పత్రం సమర్పిస్తున్న రైతులు

### జెడ్పిటిసి సొంత ఊరిలో రైతుల ఏకగ్రీవ తీర్మానం

**గొల్లపల్లి జూన్ 02 (ప్రజామంటలు):** మండలంలోని ఇబ్రాజ్ పల్లె గ్రామంలో జూన్ 2 నుంచి జరగనున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ద ఉత్సవాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రైతులు, గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానంను ఆమోదించి శుక్రవారం సర్పంచ్ చిర్ర గంగాధర్ పంచాయతీ కార్యదర్శి పూర్ణిమ కి వినతి పత్రం సమర్పించారు. పలువురు రైతులు, గ్రామస్తులు సమావేశమై దశాబ్ది ఉత్సవాలను బహిష్కరించాలని ఏకగ్రీవ తీర్మానం ద్వారా గ్రామపంచాయతీ పాలకవర్గం ద్వారా ప్రభుత్వానికి నిరసన తెలిపారు. అయితే ఇందులో విశేషం ఏమిటంటే సాక్షాత్తు అధికార పార్టీకి చెందిన జడ్పిటిసి సొంత గ్రామం కావడం విశేషం ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షుడు సాన కొమురయ్య మాట్లాడుతూ రైతుల సమస్యలు ఎక్కడివక్కడే



ఉన్నాయని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిదేళ్లు అవుతున్నప్పటికీ రైతు రుణమాఫీ చేయలేదని, వరి ధాన్య విక్రయంలో రైతులకు ఎదురు కొనడమే కాకుండా బస్తాకి రెండు నుంచి నాలుగు కిలోలు కోతలు పెడుతూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ధరణి పోర్టల్ వల్ల భూమి సమస్యలు ఎక్కడికక్కడ తిష్ట వేషాయని 24 గంటల విద్యుత్ సరఫరా ప్రకటనలకి పరిమితం అవుతుందని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం హామీలకే పరిమితం అవుతుందని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న రైతు రుణమాఫీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని నిరుద్యోగ భృతి ఎక్కడ అని ఇంటికో ఉద్యోగం జాడలేదని వినతి పత్రంలో ప్రభుత్వాన్ని నీలదీశారు అందుకే దశాబ్ది ఉత్సవాలను నిలిపివేయాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు సాన కొమురయ్య, మల్లయ్య, రాజు రాజయ్య, చంద్రయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### కాంగ్రెస్ పాలనతోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యం : కవ్వంపల్లి సత్యనారాయణ

**కరీంనగర్ జూన్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రధాత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, రహెమత్ హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు మేనెని రోహిత్ రావు ఆధ్వర్యంలో నగరంలో చేపట్టిన బైక్ ర్యాలీలో డిసిసి అధ్యక్షులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.... నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను, ఎంతో మంది యువకుల బలిదానాలను గుర్తించిన శ్రీమతి సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని కరీంనగర్ వేదికగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు..

ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగినట్లయితే అభివృద్ధి తప్ప అప్పులు ఉండేవి కావని



కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చేసిందని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 60 ఏళ్లలో సంపాదించిన, స్థాపించిన, నెలకొల్పిన ఆర్థిక సంస్థల వనరులను ప్రైవేటుపరం చేస్తున్న బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, దేశానికి స్వాతంత్రం తెచ్చిన, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు వైద్యుల అంజన్ కుమార్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి రహమతు హుస్సేన్ ఎండి తాజ్ పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, మేనేని రోహిత్ రావు, అబ్దుల్ రెహమాన్ సయ్యద్ అఖిల్, నాగి శేఖర్, మడుపు మోహన్, వెన్న రాజ మల్లయ్య, కాడె శంకర్, చిగురు శకుంతల, లింగంపల్లి బాబు, బొబ్బిలి విక్టర్ సిరాజు హుస్సేన్ ఇన్నారెడ్డి, సిరిపురం నాగరాజు, సలీముద్దీన్, హరీష్ గౌడ్, నిహాల్ పెద్దెల్లి అంజయ్య నూనె గోపాల్ రెడ్డి మాలోతు మహాలక్ష్మి రంగా లావుడ్య కుంభాల రాజకుమార్ ఫిరోజ్ నాగుల సతీష్ శివ ప్రసాద్, దినకర్, ఇమ్రాన్, కలీం, హైమద్, కంకణాల అనిల్, హసన్, పి శ్రీనివాస్, గంగుల దిలీప్, దన్నా సింగ్, జీడి రమేష్, కాంపల్లి కీర్తి కుమార్, మామిడి సత్యనారాయణ రెడ్డి, షబానా, మహమ్మద్, ములకల కవిత, నెల్లి నరేష్, ముక్క భాస్కర్, మెతుకు కాంతయ్య, అబ్దుల్ బారి, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో ఉత్తమ పరిశోధనలకు పెద్ద పీట

### వైస్ ఛాన్సలర్ టి. రాజయ్య

**హనుమకొండ జూన్ 02 (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో తెలంగాణా రాష్ట్ర 10వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు అధ్యక్షతన నిర్వహించిన పతాక ఆవిష్కరణ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ హాజరయ్యారు. పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం బోధనా, బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... నేడు ఉన్న పోటీ ప్రపంచంలో "మంచి, ఉత్తమ పరిశోధనలకు కాకతీయ విశ్వవిద్యాలయం పెద్ద పీఠ వేస్తున్నదని అన్నారు. విశ్వవిద్యాలయం న్యాక్ పీర్ టీం తన పర్యటనను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు.

బ్రిటిష్ వెల్ష్ యూనివర్సిటీలతో అవగహన ఒప్పందం కుదుర్చుకోవటం గొప్ప పరిణామం అన్నారు. అంతర్జాతీయ సదస్సులు ప్రతీ జూన్/జూలై నెలలో నిర్వహిస్తామని, సెప్టెంబర్ నెలలో ఇండియన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ కు కుడా ఆతిధ్యం ఇవ్వనున్నట్టు తెలిపారు. బాలికల వసతి గృహాలకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. విశ్వవిద్యాలయ భూమి ఆవగింజంత కుడా పోనివ్వబోము అని అన్నారు. కాంపౌండ్ గోడ నిర్మాణం, మొదటి రెండవ గేటు ల మధ్య రోడ్డు విస్తరణ, దినసరి వేతన ఉద్యోగుల వేతనాల పెంపు, పి.ఆర్.సి అమలు, పార్ట్ టైం ఉద్యోగుల కన్వర్షన్, దివ్యంగ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ నిర్మాణం, పి



హెచ్ డి కేటగిరి-2 ప్రక్రియ పూర్తి అనేవి తన ముందు ఉన్న ముఖ్య అంశాలన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం వాలంటీర్లు విద్యా హాసిని, అంజలి, కీర్తి, చిరంజీవి, హరిప్రియ, ప్రేమ కుమార్‌లు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య టి మనోహర్,





ఆచార్య పి మల్లారెడ్డి, ఆచార్య సుమతి ఉమా మహేశ్వరి, డాక్టర్ ఎం నాగేంద్ర బాబు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున "వెలుగు చూసిన వెయ్యేళ్ల కింది లక్ష్మీ దేవి ఆలయం"

### కాకతీయుల కాలంలో మట్టి, డంగు సున్నం లేకుండా

### ఇటుకల తయారీలో ఇంజనీరింగ్ టెక్నాలజీ

### చరిత్ర పరిశోధకులు: రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ జూన్ 02 (ప్రజామంటలు):** కాకతీయుల కాలంలో లక్ష్మీదేవికి ప్రత్యేక ఆలయం ఉన్నట్లు, అంగరంగ వైభోగంగా ఉత్సవాలు జరిగినట్లు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామం నాగులమ్మ గుడిని సందర్శించారు. రామకృష్ణ మిషన్ ద్వారా సేవలందిస్తున్న స్వరూప రాణి, స్థానిక గ్రామస్తులందరూ కలిసి నాగులమ్మ పేరుతో ఉన్న ద్వి కూటాలయంకు పూర్వ వైభవం తీసుకు రావాలని మరమ్మత్తులు చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం కింద గుడి చుట్టూ ఉన్న మట్టి తొలగిస్తుండగ ఒక సూర్యుడి విగ్రహం, 13వ శతాబ్దం నాటి శిలా శాసనం బయట పడినాయి. ఇందులో కొన్ని అక్షరాలు చెరిగిపోయాయి.

పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి శాసన పాఠం అచ్చు తీసి కె. మునిరత్నం నాయుడు, శాసన పరిష్కర్త, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, మైసూర్ కి పంపించగ పూర్తి వివరాలు తెలిసాయి. సుమారుగా ఐదు అడుగుల ఎత్తైన స్థానిక ఏనె శిలపై తెలుగు లిపిలో రాసిన 10 వరుసల శాసనం ఇది. కాకతీయుల కాలంలో అప్పటి మహా ప్రధాని లక్ష్మీ దేవికి రంగ బోగాలకు భూమిని దానం చేసినట్లు శాసనం ద్వారా తెలుస్తున్నది.

### ఇటుకల తయారీలో ఇంజనీరింగ్ నైపుణ్యం:



కాకతీయుల కాలంలో నీటిలో తేలే ఇటుకలే కాకుండా మట్టి, డంగు సున్నం లేకుండా నిర్మించగల ఇటుకలు



తయారయ్యాయి. ఇటుకలు ఒకదానిలో మరొకటి పట్టుకునేటట్లు, ఒకదానిలో మరొకటి చొచ్చుకు పోయేటట్లు ఇటుకల అంచుల్లో అనేక ప్రయోగాలు చేశారు. ఇందు కోసం ఫీట్ వెడల్పు, ఫీట్ కి పైగా పొడవు, మూడు ఇంచుల మందం ఉన్న ఇటుకలు ఉపయోగించారు.

నాగులమ్మ గుడికి కుడి వైపున వెనుక భాగంలో ఇటువంటి ఇటుకల గోడ ఉంది. కాకతీయుల కంటె ముందే నిర్మించినట్లు ఉన్న దేవాలయం అనేక మార్పులకు లోనై ప్రస్తుతం శివలింగంతో పూజలు అందుకుంటున్నది. గతంలో లక్ష్మీ దేవి సూర్యుడు కొలువైనట్లు తెలుస్తున్నది. ఆలయం ముందుండే పాటి గడ్డ మీద శాతవాహనుల కాలం నాటి రుబ్బు రోలు లభించింది. పాటి మీద కాకతీయుల నాటి కుప్ప పోసిన శిథిల దేవాలయం ఆనవాళ్లు ఉన్నాయి. ఇందులోని శివ లింగంను అలయం ముందు ఉన్న మండపం, రాతి బావి వద్ద నిలిపినట్లు తెలుస్తున్నది.

పురావస్తు శాఖ పరిశోధన చేస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయి.

శాసన పాఠం: 1. తుసము, 2. దునెనిమిది సమ, 3. గూతి శ్రీలక్ష్మి, 4. రంగ భోగలకు, 5. విత్చితి, 6. మహాప్రధానివి, 7.(క )య 8. (మా)త, 9. ముక్య 10. నారినకు ఇలా ఉందని రత్నాకర్ రెడ్డి తెలిపారు.

## షటిల్ ఆడుతూ గుండెపోటుతో బి. రాజగంగారం మృతి

జగిత్యాల జూన్ 02 (ప్రజామంటలు): పట్టణంలోని కృష్ణానగర్‌కు చెందిన బూస వెంకట రాజగంగారం జగిత్యాల క్లబ్ లో ప్రతిరోజు షటిల్



ఆడుతుంటాడు. అలానే శుక్రవారం క్లబ్‌లో సహచర మిత్రులతో కలిసి షటిల్ ఆడుతూ ఒక సరిగా గుండెలో నొప్పి రావడంతో షెటిల్ ఆడుతున్న గంగరాజం పక్కకు వచ్చి షెటిల్ కోర్టులో ఉండే పోల్ ను పట్టుకొని అలాగే నిలుచొని ఒక్కసారిగా క్రింద పడడంతో అదే కోర్టులో షెటిల్ ఆడుతున్న తోటి మిత్రులు వచ్చి సిపిఆర్ చేసి వెంటనె ఒక కారులో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు డాక్టరు తెలిపారు.

## అభ్యుదయ కవి జి.వై. గిరి ఆశయాలను కొనసాగించాలి

జనగామ జూన్ 02 (ప్రజామంటలు): జనగామ జిల్లా వాసి అభ్యుదయ కవి జి.వై.గిరి ఆశయాలను కొనసాగించాలని జి.వై. గిరి పౌండేషన్





చైర్మన్ జి. కృష్ణ అన్నారు. జనగామ జిల్లా సిపిఐ కార్యాలయంలో అభ్యుదయ రచయిత జి.వై. గిరి 20వ వర్ధంతి సభ సిపిఐ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, అధ్యక్షతన జరుగగా నివాళులర్పించి జి. కృష్ణ మాట్లాడుతూ... జి.వై. గిరి ప్రజా జీవితంలో సృజించిన సాహిత్యం నేటికి అనుసరనీయమని అన్నారు. మారాలి మారాలి మన సమాజంలో ఆనాడు పాటలో ఎత్తిచూపిన పోకడలు నేటికి అవే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. వారు చూపిన బాటలో కవులు, కళాకారులు, ప్రజా సంఘాలు, యువతరం ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, మెటె శ్రీశైలం, యెంద్రు వైకుంఠం, కెమిడి మల్లయ్య, దయా నగేశ్, సుదర్శన్, కొంపెల్లి విజయ, ఎం.డి. జమీలా, తంద్ర యశోద, కొంపెల్లి ఎల్లయ్య, జి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన తహసిల్దార్ మహేశ్వర్

ఇబ్రహీంపట్నం జూన్ 02 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో



గ్రామపంచాయతీ ఆవరణలో మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మహేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించినారు. కార్యాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోయిన ఫోన్‌ను సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా బాధితునికి అందజేత

జగిత్యాల జూన్ 02 (ప్రజామంటలు): బీర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్ల ధర్మారం కమ్మునూర్ మధ్యలో షేక్ రహీం అనే వ్యక్తి తన యొక్క




మొబైల్ ను పోగొట్టుకోగా వెంటనే ఆ సమాచారాన్ని సిఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోగా శుక్రవారం ఆ యొక్క మొబైల్ ను ట్రైస్ చేసి బాధితుడైన రహీం కు అందజేసిన జగిత్యాల రూరల్ సి.ఐ ఆరిఫ్ అలీ ఖాన్. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.... దొంగతననికి లేదా పోయిన మొబైల్ ని తిరిగి పొందడానికి సిఈఐ ఆర్ అప్లికేషన్ ఎంతో దోహద పడుతుందని అన్నారు.

పోయిన లేదా దొంగతనానికి గురైన మొబైల్ యొక్క వివరాలను సిఈఐ ఆర్పోర్టల్ లో నమోదు చేసినట్లయితే త్వరగా ట్రైస్ చేసి బాధితులకు ఇవ్వడం జరుగుతుందని ఈ యొక్క అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ముదిరాజ్ రిజర్వేషన్లపై వెనక్కు తగ్గేది లేదు

**మెపా తెలంగాణ రాష్ట్ర కమిటీ**
**ప్రభుత్వం వద్ద ముదిరాజ్ రిజర్వేషన్ల ఫైల్ ఉంది**
**నావంతు కృషి చేస్తున్నానన్న శాసనమండలి డిప్యూటి చైర్మన్**

హనుమకొండ జూన్ 02 (ప్రజామంటలు): తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముది రాజ్ తో మెపా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, పులి దేవేందర్ ముదిరాజ్ ల సంయుక్త నేతృత్వంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భేటీ అయ్యారు. ఏళ్లకేళ్లుగా నిర్లక్ష్యానికి, గురవుతూ రాజకీయ అధికార లబ్ధి కోసం నాన్చి వేస్తున్నారని, ఈ సారి ముదిరాజ్ రిజర్వేషన్ల అంశంపై ఏమాత్రం వెనక్కు తగ్గేది లేదని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం స్పష్టం చేసింది. రాష్ట్రంలో సుమారు 60లక్షల జనాభా ఉన్న ముదిరాజ్‌లకు రిజర్వేషన్ ఫలాలు అందిస్తామని కొన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక న్యాయం చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేసింది. డాక్టర్ కొత్తగట్టు మాట్లాడుతూ.... ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బండ ప్రకాష్ ప్రభుత్వంలో భాగస్వామ్యం అయినందున ముదిరాజ్ సామాజిక వర్గానికి తగిన సహకారం అందించాలని, ఈ రిజర్వేషన్ల అంశాన్ని రానున్న ఎన్నికల్లోగా పరిష్కరించేలా సత్వరచర్యలు తీసుకోవాలని బండా ప్రకాష్‌ను కోరారు. మెపా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్న నామినేటెడ్ పదవులను అధిక జనాభా దృష్ట్యా ముదిరాజ్ మేధావులకు ఇప్పించేలా ముఖ్యమంత్రి కేసీఆర్, యువనేత మంత్రి కేటీఆర్‌ను ఒప్పించాలని, ఇందుకోసం బాధ్యత తీసుకోవాలని కోరారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ



మెపా చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ప్రభుత్వంతో పాటు తాను కూడా స్వయంగా రిజర్వేషన్ల అంశంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రభుత్వం వద్ద ముదిరాజ్ రిజర్వేషన్ల ఫైల్ ఉందని,తాను కూడా పలు దఫాలుగా ముఖ్యమంత్రితో చర్చించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డా.కట్ల శ్రీనివాస్, ప్రొఫెసర్ డా. సీహెచ్. దినేష్‌కుమార్, గుండ్ర చంద్రశేఖర్, కసుపు వెంకటరమణ, గూళ్ల సత్తయ్య, బుర్రి సంపత్, పెండెం మధుసూధన్, రేగుల మొగిలి, ఉడుత మహేందర్, కోటి,రమేష్, బయ్య అశోక్, నీరటి రాజు, పల్లెబోయిన అశోక్, బయ్య స్వామి, పులి రజనీకాంత్ ముదిరాజ్, బుస్సా మల్లేశం, నీల రాజు, ఈర్ల రాకేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ భాస్కర్ శుభాకాంక్షలు.**

జగిత్యాల జూన్ 02 (ప్రజామంటలు): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ జాతీయ జండా



ను ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలలో భరోసా కల్పిస్తూ స్నేహపూర్వక పోలీసుగా చేస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తునామని అన్నారు.

అధికారులు మరియు సిబ్బంది క్రమశిక్షణ, డ్యూటీ మైండ్, మరింత బాధ్యతతో పని చేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవల ను బాధ్యతతో అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు ప్రకాష్, రవీంద్ర కుమార్, ఆర్ఐ లు వామనమూర్తి, నవీన్, ఏఓ అమర్నాథ్, ఐటీ ఇన్స్పెక్టర్ సరిలల్, పొలిసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు దినోత్సవ సంబరాలు అడ్డుకుంటాం

**ఇటిక్యాల గ్రామ రైతులు**

రాయికల్ జూన్ 02 (ప్రజామంటలు): మండలంలోని ఇటిక్యాల గ్రామ రైతులు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఆవిర్భవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 3 తేదీన రైతు ఐక్యవేదిక దగ్గర రైతు దినోత్సవం పేరుతో రాష్ట్ర వ్యవసాయ రంగంలో సాధించిన విజయాల కార్యక్రమాల పేరుతో రైతు ఐక్యవేదిక దగ్గర చేస్తున్నటు వంటి సంబరాలను అడ్డుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ఇప్పటికి చేయకపోగా రైతులని మోసం చేసారని రైతులకు లక్ష రూపాయల ఋణమాఫీ చేసిన అనంతరం సంబరాలు చేసుకోవాలని వారు కోరారు. నష్టపోయిన అన్ని రకాల పంటలకు ఎకరాకు పదివేల నష్టపరిహారం చెల్లించకపోవడంతో రేపు



గ్రామ రైతులమందరం కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి, ఏలేటి జలంధర్ రెడ్డి మాజీ ఎంపీపీ గంగారెడ్డి, రాజారెడ్డి, నరేష్, రమేష్, మహేందర్, నరసింహ రెడ్డి, అంజి లింగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మార్పుకై నినదించిన అభ్యుదయ కవి కళాకారుడు జి వై గిరి

జనగామ జూన్ 02 (ప్రజామంటలు): కవి కళాకారుడు జి.వై.గిరి వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక జనగామ అంబేద్కర్ చౌరస్తాలో కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమా



నికి వేదిక కో కన్వీనర్ పెట్లోజు సోమేశ్వరాచారి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి హాజరై మాట్లాడుతూ....జి.వై. గిరి లాంటి మహానుభావుడిని ప్రజలు గుర్తుపెట్టుకొని తమకు తమే స్వచ్ఛందంగా వచ్చి నివాళులర్పించే రోజులు రావాలని అభిప్రాయపడ్డారు. 50 సంవత్సరాల క్రితమే మారాలి మన సమాజం అంటూ గలమెత్తిన అభ్యుదయ కవి జి వై గిరి అని భవిత వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఆదర్శ భావాలు గల సమాజాన్ని నిర్మించాలని పలువురు కవులు కళాకారులు వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మారాలి మన సమాజం పాటను తన గళం అభినయంతో ఒక సిడిని రూపొందించనున్నట్లు జి వై గిరి కుమారుడు ప్రజా కళాకారుడు వేదిక కన్వీనర్ జి కృష్ణ తెలియజేశారు. ఈ సమావేశంలో శ్రీ శ్రీ కళా వేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిల సోమ నరసింహచారి, డాక్టర్ వేముల సదానందం, మామిండ్ల అంజయ్య, అంబాల శివనాథ్ గౌడ్, చాపల మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన ఎల్కతుర్తి పోలీస్



ఎల్కతుర్తి జూన్ 02 (ప్రజామంటలు): ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలను ఘనంగా జరిపారు ఇందులో భాగంగా సిఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై జక్కుల పరమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు సీఐ ప్రవీణ్ కుమార్. చిన్నారులకు ఈ సందర్భంగా బుక్స్ పెన్సిల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్ హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, మల్లేశం, రాజు, వెంకన్న, రాజు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు. సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై పరమేష్ చిన్నారులతో ఆడుతూ, పాడుతూ సరదాగా గడిపారు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా మెడికల్ కాలేజీలో రాష్ట్ర ఆవిర్బావ వేడుకలు

సికింద్రాబాద్ జూన్ 02 (ప్రజామంటలు): ఉస్మానియా మెడికల్ కాలేజీలో శుక్రవారం తెలంగాణ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితమే మన నేటి తెలంగాణ అని అన్నారు. అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. బంగారు



తెలంగాణ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో కాలేజీ ప్రొఫెసర్లు, మెడికల్ స్టూడెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫేత్ క్రైస్ట్ టెంపుల్ ఐసిసి వైడబ్ల్యు ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పాలకుర్తి జూన్ 02 (ప్రజామంటలు): ఫేత్ క్రైస్ట్ టెంపుల్ ఐసిసి వైడబ్ల్యు డైరెక్టర్ ఫౌండర్ ఆనంతోజు రక్షిత ఆధ్వర్యంలో డాక్టర్ అనిల్ కుమార్ డాక్టర్ రిబ్కా సహకారంతో తెలంగాణ అవతరణ



దినోత్సవం రోజున పాలకుర్తి, సిరసన్న గూడెం గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ రిబ్కా డాక్టర్ సురేష్ 200 మందిని పరీక్షించి ఉచితమైన ఇచ్చారు. ఉచిత వైద్య మెడికల్ క్యాంపుకి ప్రధాన పాత్రను పోషించిన డాక్టర్ల బృందానికి అనంతోజు రక్షిత కృతజ్ఞతలు తెలిపారు.

## అక్కన్నపేటలో సోనియా గాంధీ చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం

అక్కన్నపేట జూన్ 02 (ప్రజామంటలు): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని



ఇచ్చిన సోనియమ్మకు తెలంగాణ ప్రజల తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూమని జంగ ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, రాంబాబు నాయక్ అన్ని గ్రామాల శాఖ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ లీడర్లు మరియు వివిధ హొదాలో ఉన్న నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి

**ప్రజాస్వామిక తెలంగాణ అమరవీరుల స్వప్నం**
**జక్కోజు వెంకటేశ్వర్లు టీజేపసీ ఉమ్మడి జిల్లా చైర్మన్**

కరీంనగర్ జూన్ 02 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని టీజేపసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు బహుజన సంక్షేమ



సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జనగామ నర్సింగ్ , తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు శ్రీమంతుల సదానందు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది వసంతాలు పూర్తయిన సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. ప్రజాస్వామిక తెలంగాణ అమరవీరుల స్వప్నమని అది సాధించినప్పుడే అమరవీరులకు అసలైన నివాళి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీల అభివృద్ధికి " పైసలో భాగం-పాలనలో భాగం"కల్పించాలని ఆ మేరకు మేనిఫెస్టోలో డిక్లరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. 52% జనాభా ఉన్న బీసీలకు జనాభా దామాషా పద్ధతిలో 65 అసెంబ్లీ స్థానాలను కేటాయించాలని బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. బీసీల ఆర్థిక స్వావలంబనకు బీసీ బంధు ద్వారా 10 లక్షల సహాయం అందించాలని కోరారు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి జరిగితేనే ప్రజాసామిక తెలంగాణ సాకారం అవుతుందని అన్నారు.

PRINTED AND PUBLISHED BY VNARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206, PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO , RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com